News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :309 | ఖమ్మం | సోమవారం, డిసెంబర్ 23, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## 2024 లో పెరిగిన హైదరాబాద్ క్రైం రేటు.. కిడ్నాప్ కేసులు ఎక్కువయ్యాయ్

- 2024లో మొత్తం 35,944 ఎఫ్ఐఆర్‌లు
- గతేడాది కంటే ఈసారి 45 శాతం ఎఫ్ఐఆర్‌లు
- హత్యలు 13 శాతం తగ్గాయి, హత్యాయత్నం కేసులు
- కిడ్నాప్ కేసుల్లో 88 శాతం పెరుగుదల
- ఆస్తికి సంబంధించిన నేరాల్లో 67 శాతం పెరుగుదల
- నేరాలు డిటెక్ట్ 59 పర్సంటేజ్ , 58 శాతం రికవరీ
- ఈ ఏడాది 36 రకాల సైబర్ నేరాలు
- డిజిటల్ అరెస్టులు అత్యధికం నమోదు
- 4,042 సైబర్ నేరాలు నమోదు
- ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్స్ కేసులూ ఎక్కువే




హైదరాబాద్: 2024లో క్రైం రేటు పెరిగినా.. ఈ ఏడాది ప్రశాంతంగా నే ముగిసిందన్నారు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్. ఆదివారం (డిసెంబర్ 22) సాయంత్రం కమిషనరేట్ పరిధిలోని 2024 యాన్యువల్ క్రైం రిపోర్టును వెల్లడించారు. నేర కట్టడికి హోం గార్డు నుంచి సీపీ వరకు అందరూ బాగా కష్టపడ్డారని పోలీసు సిబ్బందిని అభినందించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను కూడా విజయవంతం పూర్తి చేసినట్లు సీపీ చెప్పారు. ఫిర్యాదు అందిన ఏడు నిమిషాల కన్నా తక్కువ సమయానికి ఘటనా స్థలానికి చేరుకుంటున్నట్లు సీపీ చెప్పారు. హైదరాబాద్ కమిషనరేట్

వివరాలు 2లో..





# అల్లు అర్జున్ ఇంటిపై విద్యార్థి సంఘాల దాడి

## రాళ్లు, టమాటాలు విసిరిన ఓయూ విద్యార్థి జేఏసీ నేతలు

- అల్లు అర్జున్ ఇంటి దగ్గర ఉద్రిక్తత.. భారీగా పోలీసుల మోహరింపు
- అల్లు అర్జున్ నివాసం ఎదుట విద్యార్థి సంఘాల ఆందోళన
- నివాసంలోకి వెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నం
- అల్లు అర్జున్ ఇంటిపైకి రాళ్లు, టమాటాలు విసిరిన వైనం
- సమాచారం అందుకున్న పోలీసులు
- అల్లు అర్జున్ నివాసానికి వచ్చిన మామ చంద్రశేఖర్ రెడ్డి

వివరాలు 2లో..



## అల్లు అర్జున్ నివాసంపై దాడిని ఖండించిన సీఎం రేవంత్ రెడ్డి




- హైదరాబాదులో స్టార్ హీరో అల్లు అర్జున్ నివాసంపై దాడి
- సినీ ప్రముఖుల ఇళ్లపై దాడి ఘటనను ఖండిస్తున్నానంటూ రేవంత్ రెడ్డి ప్రకటన
- శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు ఆదేశాలు

వివరాలు 2లో..

## సంక్రాంతి నుంచి రేషన్ దరఖాస్తులు



- ఆదాయ పరిమితి కొంత పెంపు?
- మార్గదర్శకాలు రూపొందిస్తున్న అధికారులు
- వచ్చే సమావేశంలో చర్చించనున్న క్యాబినెట్

వివరాలు 2లో..



# అల్లు అర్జున్ ఇంటిపై విద్యార్థి సంఘాల దాడి

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని హీరో అల్లు అర్జున్ ఇంటి వద్ద హై టెన్షన్ నెలకొంది. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన రేవతి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఓయూ జేఏసీ నాయకులు ఆదివారం (డిసెంబర్ 22) అల్లు అర్జున్ ఇంటిని ముట్టడించారు. దీంతో బన్నీ ఇంటి వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భారీగా పోలీసులను మోహరించారు. ఓయూ జేఏసీ నేతల ఆందోళన నేపథ్యంలో అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి హుటాహుటిన అల్లుడి ఇంటికి చేరుకున్నారు. జేఏసీ నేతల ఆందోళన, దాడి ఘటనపై చంద్రశేఖర్ ఆరా తీశారు. అంతకుముందు బన్నీ ఇంటి గేట్ ముందు కూర్చొని బాధిత ఫ్యామిలీకి న్యాయం చేయాలని ఓయూ జేఏసీ నేతలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని.. రూ. కోటి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆందోళన సమయంలో కొందరు బన్నీ ఇంటి కంపౌండ్ వాల్ ఎక్కి రాళ్లు రువ్వగా.. మరి కొందరు ఇంట్లోకి వెళ్లి పూల కుండీలను ధ్వంసం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. బన్నీ ఇంటి ముందు బైఠాయించిన ఓయూ జేఏసీ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఓయూ జేఏసీ నేతల ఆందోళన సమయంలో బన్నీ ఇంట్లో లేరని సమాచారం. ప్రస్తుతం అల్లు అర్జున్ ఇంటి పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

**అల్లు అర్జున్ ఇంటి వద్ద ఉద్రిక్తత... విద్యార్థి సంఘాల ఆందోళన**

హైదరాబాదులో అల్లు అర్జున్ నివాసం వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ విద్యార్థి సంఘాలు నేడు అల్లు అర్జున్ నివాసం ఎదుట ఆందోళన చేపట్టాయి. రేవతి మరణానికి అల్లు అర్జున్ కారణం అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఖబడ్దార్ అల్లు అర్జున్ అంటూ కూడా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి జేఏసీ నేతలు అల్లు అర్జున్ నివా సంపైకి రాళ్లు, టమాటాలు విసిరారు. అల్లు అర్జున్ ఇంట్లోకి వెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నించారు. రాళ్లు తగిలి అల్లు అర్జున్ నివాసంలోని పూలకుండీలు ధ్వంసమయ్యాయి. ఉద్రిక్తతల నేపథ్యంలో, అల్లు అర్జున్ నివాసం వద్ద భద్రతను పెంచారు.

**అల్లు అర్జున్ నివాసానికి వచ్చిన మామ చంద్రశేఖర్ రెడ్డి**

హైదరాబాదులో టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ నివాసం వద్ద విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులు అల్లు అర్జున్ నివాసంలోకి రాళ్లు, టమాటాలు విసిరారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు... కొద్దిసేపటి కిందటే అల్లు అర్జున్ నివాసంలోకి వెళ్లారు. విద్యార్థి సంఘాల ముట్టడి జరిగిన సమయంలో ఇంట్లో ఉన్న వ్యక్తుల నుంచి సమాచారం సేకరిస్తున్నారు. అటు, అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి కూడా తన అల్లుడి నివాసానికి చేరుకున్నారు. జరిగిన ఘటనపై ఆయన ఆరా తీశారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై నిన్న సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన సంగతి తెలిసిందే. సీఎం వ్యాఖ్యలకు స్పందనగా అల్లు అర్జున్ కూడా ప్రెస్ మీట్ పెట్టడంతో వాతావరణం వేడెక్కింది. ఇవాళ విద్యార్థి సంఘాలు అల్లు అర్జున్ నివాసాన్ని ముట్టడించే ప్రయత్నం చేసిన నేపథ్యంలో, ఈ వ్యవహారం ఇప్పట్లో సద్దుమణిగేలా కనిపించడంలేదు.

# నారా దేవాంశ్ ప్రపంచ రికార్డు

- మొదటి పేజి తరువాయి

సాధించిన మరో రెండు రికార్డులను ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ - లండన్' అధికారికంగా ధ్రువీకరించింది. వ్యూహాత్మకమైన ఆటతీరుతో 11 నిమిషాల 59 సెకన్లలో చెక్‌మేట్ పజిల్స్ పూర్తిచేసిన దేవాంశ్ ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. "5334 ప్రాబ్లమ్స్ అండ్ గేమ్స్" అన్న పుస్తకం నుంచి తీసుకున్న పజిల్స్‌తో ఈ పోటీని రూపొందించారు. దేవాంశ్ ఇటీవల 7 డిస్క్ టవర్ ఆఫ్ హనోయ్‌ని కేవలం 1 నిమిషం 43 సెకన్లలో పూర్తిచేశాడు. అలాగే, 9 చెస్‌బోర్డుల్ని కేవలం 5 నిమిషాల్లో అమర్చాడు. ప్రతి బోర్డులోనూ మొత్తం 32 పావుల్ని వేగంగా సరైన స్థానాల్లో ఉంచాడు. ఈ ప్రయత్నాలను న్యాయనిర్ణేతలు, లండన్‌లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు పరిశీలించి ధ్రువీకరించారు.

**లోకేశ్ పుత్రోత్సాహం..**

దేవాంశ్ విజయంపై కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. "అంతర్జాతీయ స్థాయిలో భారతీయ చెస్ క్రీడాకారుల అద్భుతమైన, చరిత్రాత్మక ప్రదర్శనల నుంచి దేవాంశ్ ప్రేరణ పొందాడు. అతడికి చెస్ పాఠాలు నేర్పిన రాయ్ చెస్ అకాడమీకి ధన్యవాదాలు" అని లోకేశ్ పేర్కొన్నారు. "సృజనాత్మకంగా నేర్చుకునే ఓ డైనమిక్ విద్యార్థి దేవాంశ్. ఈ పోటీ కోసం కొన్ని వారాలుగా రోజుకు 5-6 గంటలు శిక్షణ పొందాడు. 175 సంక్లిష్టమైన పజిల్స్‌ని ఆసక్తిగా పరిష్కరించగలిగిన చురుకుదనం అతడి సొంతం" అని దేవాంశ్ కోచ్ కె.రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు.

**దేవాంశ్ అంకితభావం స్ఫూర్తిదాయకం: నారా బ్రాహ్మణి**

'ఫాస్టెస్ట్ చెక్‌మేట్ సాల్వర్-175 పజిల్స్'గా ప్రపంచ రికార్డు సాధించడంపై దేవాంశ్ తల్లి, లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి సంతోషం వ్యక్తం చేశారు. దేవాంశ్ అంకితభావం, పట్టుదల స్ఫూర్తిదాయకమని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఈ అపురూప విజయానికి మార్గనిర్దేశం చేసిన కోచ్ కె.రాజశేఖర్‌రెడ్డి, రాయ్ అకాడమీలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**పలువురు మంత్రుల అభినందనలు**

ప్రపంచ రికార్డు సొంతం చేసుకున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కుమారుడు దేవాంశ్ భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధించాలని క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆకాంక్షించారు. ప్రపంచ స్థాయి ఆటగాడిగా ఎదిగి రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తీసుకురావాలని సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. దేవాంశ్ మరిన్ని విజయాలు సాధించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆకాంక్షించారు. ఈ మేరకు ఆదివారం వేర్వేరు ప్రకటనల్లో అభినందనలు తెలిపారు.

**నిన్ను చూసి గర్విస్తున్నా.. 'నా చిన్న గ్రాండ్ మాస్టర్': సీఎం చంద్రబాబు**

చదరంగంలో వేగవంతమైన చెక్‌మేట్ సాల్వర్‌గా దేవాంశ్ ప్రపంచ రికార్డు నెలకొల్పడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. 'నిన్ను చూసి గర్విస్తున్నాను.. నా చిన్న గ్రాండ్ మాస్టర్' అని ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. "కఠోరశ్రమ, అంకితభావం, పట్టుదల విజయానికి కీలకం. ఈ విజయం అందుకోవడానికి నెలల పాటు దేవాంశ్ శ్రమించాడు" అని పేర్కొన్నారు. చదరంగం పజిల్స్‌ను దేవాంశ్ పూర్తి చేస్తున్న వీడియోను పోస్టు చేశారు.

# సంక్రాంతి నుంచి రేషన్ దరఖాస్తులు

అర్హులైన పేదలకు కొత్తగా రేషన్ కార్డులు అందించేందుకు సంక్రాంతి నుంచి దరఖాస్తుల స్వీకరణకు పౌరసరఫరాల శాఖ సిద్ధం అవుతోంది. ఇందుకోసం ఆదాయ పరిమితి, ఇతర అర్హతలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల్లో ఆదాయ పరిమితిని పరిశీలించారు. గతంలో ఉన్న మార్గదర్శకాల్లో మార్పుచేర్పులు చేయనున్నట్లు సమాచారం. ఆదాయ పరిమితి కొంత పెంచాలని అధికారులు ప్రతిపాదించనున్నట్లు తెలిసింది. వారంలోపే రాష్ట్ర క్యాబినెట్ భేటీ కానున్నట్లు సమాచారం. ఈలోగానే తాజా మార్గదర్శకాలను ఖరారుచేసి సమర్పించనున్నారు. పౌరసరఫరాలశాఖ ప్రతిపాదనలపై మంత్రిమండలి చర్చించి తుది నిర్ణయం తీసుకోనుంది.

పాత మార్గదర్శకాల్లో ఆదాయ పరిమితి.. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణాలు, నగరాల్లో రూ.2 లక్షలుగా ఉంది. ఈ మొత్తాన్ని కొంత పెంచాలని భావిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఉన్న వార్షిక ఆదాయ పరిమితిని రూ.10-20 వేల వరకు పెంచే ప్రతిపాదన ఉన్నట్లు తెలిసింది. భూమి విషయానికి వస్తే.. 3.5 ఎకరాల్లో పొలం, 7.5 ఎకరాల్లోపు మెట్ట భూమి అర్హతలుగా గతంలో ఉన్నాయి.

**2.82 కోట్ల లబ్ధిదారులు.. లక్షల్లో అర్జీలు**

రాష్ట్రంలో ఇప్పటికే 89.99 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందులో మొత్తం 2.82 కోట్ల మంది లబ్ధిదారులుగా ఉన్నారు. ఇప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చేందుకు వచ్చిన దరఖాస్తుల్లో ప్రతిపాదిత లబ్ధిదారుల సంఖ్య 26 లక్షలుగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం జనవరిలో నిర్వహించిన ప్రజాపాలనలో కొత్త రేషన్‌కార్డుల డిమాండ్‌పై అంచనా వేశారు. దాదాపు 10 లక్షల పైచిలుకు దరఖాస్తుల్లో ప్రతిపాదిత లబ్ధిదారుల సంఖ్య 32 లక్షలుగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. 'వీరికీ ఇస్తే రాష్ట్రంలో రేషన్ లబ్ధిదారుల సంఖ్య 3.4 కోట్లు అవుతుంది. రాష్ట్ర జనాభా 3.80 కోట్లు' అని ఓ అధికారి తెలిపారు. క్యాబినెట్ సమావేశం తర్వాత కొత్త రేషన్‌కార్డుల దరఖాస్తుల స్వీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వనుంది. సంక్రాంతి పండక్కి అటూఇటుగా ఈ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని పౌరసరఫరాల శాఖ వర్గాలు తెలిపాయి.

# వచ్చే నెలలో దావోస్‌కు సీఎం

దావోస్‌లో వచ్చే నెలలో జరగనున్న 'ప్రపంచ ఆర్థిక సదస్సు'(డబ్ల్యూఈఎఫ్)లో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ఉన్నతాధికారుల బృందంతో కలసి పాల్గొననున్నారని తెలుస్తోంది. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కూడా వెళ్లే అవకాశాలున్నాయని సమాచారం. దావోస్‌లో ఏటా 'ప్రపంచ ఆర్థిక సదస్సు' జరుగుతుంది. రేవంత్‌రెడ్డి 2023 డిసెంబరులో సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి 2024 జనవరిలో జరిగిన సదస్సుకు హాజరయ్యారు. వచ్చే నెలలో జరిగే సదస్సుకూ హాజరు కానున్నారని సమాచారం. ఈ విషయాన్ని ఇంకా అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. భారత్ నుంచి పలువురు కేంద్ర మంత్రులు, మహారాష్ట్ర, తెలంగాణ, ఏపీ సీఎంలు దేవేందర్ ఫడణవీస్, రేవంత్‌రెడ్డి, చంద్రబాబునాయుడు హాజరయ్యే అవకాశం ఉందని సదస్సు నిర్వాహకులు పేర్కొన్నారు. తెలంగాణలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచే పలు రంగాల్లో పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ఆకర్షించేందుకు దావోస్ సదస్సుకు ముఖ్యమంత్రి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఐటీ డేటా కేంద్రాలు, వైద్యం, బయోటెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంధన రంగాల్లో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు రాబట్టాలని ప్రభుత్వం భావిస్తోంది.

2030 నాటికి రాష్ట్రంలో అదనంగా 20 వేల మెగావాట్ల స్థాపిత ఉత్పత్తి సామర్థ్యం గల 'హరిత ఇంధన' ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని ఇటీవల కేంద్రానికి సమర్పించిన ప్రణాళికలో ప్రభుత్వం తెలిపింది. ఈ లక్ష్యసాధనకు రూ.60 వేల కోట్లకు పైగా పెట్టుబడులు అవసరమని అంచనా. హరితఇంధన రంగంలో ప్రైవేటు పెట్టుబడులను భారీగా ఆకర్షించాలనేది సర్కారు లక్ష్యం. ప్రపంచవ్యాప్తంగా హరిత ఇంధన రంగంలో భారీగా పెట్టుబడులు పెరుగుతున్నందువల్ల తెలంగాణకూ వాటిని రాబట్టేందుకు దావోస్‌లో ప్రయత్నాలు చేయనున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. ఇక ఐటీ డేటా సెంటర్ల ఏర్పాటు ద్వారా ఈ రంగంలో భారీగా ఉద్యోగావకాశాలు పెరుగుతాయని ఐటీ శాఖ భావిస్తోంది.

**సానుకూలతలపై దృష్టి**

దావోస్‌కు వచ్చే వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, వివిధ దేశాల ప్రతినిధులతో విడివిడిగా జరిగే సమావేశాల్లో సీఎంతో పాటు అధికారులు కూడా పాల్గొంటారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అస్థిర పరిస్థితులు, భారత్‌లోని ఇతర రాష్ట్రాల కన్నా తెలంగాణకు ఉన్న అనుకూల అంశాలను వివరించి వీలైనన్ని ఎక్కువ పరిశ్రమలను రాబట్టాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. దాదాపు 50 దేశాల అధినేతలు, ప్రపంచవ్యాప్తంగా పలువురు బడా పారిశ్రామికవేత్తలు హాజరయ్యే సదస్సుకు పలు ఇతర రాష్ట్రాల ప్రతినిధులు సైతం వెళ్తుండటంతో.. పెట్టుబడుల ఆకర్షణలో భారీ పోటీ ఉంటుందని అధికారవర్గాలు తెలిపాయి. నిరంతర కరెంటు సరఫరా, సుస్థిర ప్రభుత్వం తదితర అనేక సానుకూలతలతో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకొస్తారని సర్కారు భావిస్తోంది. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను, అవకాశాలను వారికి వివరించేందుకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ల తయారీపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

# 2024 లో పెరిగిన హైదరాబాద్ క్రైం రేటు.. కిడ్నాప్ కేసులు ఎక్కువయ్యాయ్

- మొదటి పేజి తరువాయి

పరిధిలో 129 పెట్రోల్ కార్లు, 210 బ్లూ కోల్ట్స్ , ఇంటర్ సెప్టర్ వెహికల్స్ విజిబుల్ పోలిసింగ్ ఓ భాగస్వామ్యం చేసినట్లు చెప్పారు. రూ.297 కోట్లు సైబర్ నేరాల్లో ప్రజలు పోగొట్టుకున్నారు.. ఆ నగదులో రూ.42 కోట్లు రికవరీ చేశాం. సైబర్ నేరాల్లో 30 శాతం కేసు డిటెక్షన్ పెరుగుదల కనిపించింది.. 500 మంది కన్నా ఎక్కువ సైబర్ నేరగాళ్లను

అరెస్ట్ చేశామని సీపీ సీవీ ఆనంద్ చెప్పారు. బ్యాంకింగ్ లోపాలు బ్యాంకర్ల పాత్రపైనా పూర్తిస్థాయి ఫోకస్ పెడతాం.. సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతాం.. నార్కోటిక్ బ్యూరో322 కేసులు,13.5 కోట్ల విలువైన డ్రగ్స్, 2,208 మంది పోకిరీలను

షీ టీమ్స్ రెడ్ హ్యాండెడ్‌గా జరిగింది. 250 కేసులు సీసీఎస్ ద్వారా నమోదు చేశామన్నారు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్.

## ఇండ్లు లేని వారికి మంత్రి తుమ్మల గుడ్ న్యూస్

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ఖమ్మం నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరానికి నీటి సరఫరా కోసం రూ.220 కోట్లతో అమృత్ ద్వారా పనులు చేపట్టామన్నారు. మున్నేరు నదికి రెండు వైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మాణానికి నిపుణుల కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. డంపింగ్ యార్డ్ రోడ్డు విస్తరణకు కోటి 15 లక్షలు, స్లాటర్ హౌస్ నిర్మాణానికి రూ.8 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కాగా, అధికారంలోకి వస్తే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇచ్చిన మాట ప్రకారం తొలి విడతలో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమైంది. సంక్రాంతి తర్వాత లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనున్నారు.

## అల్లు అర్జున్ కి మేం వ్యతిరేకం కాదు...

- మొదటి పేజి తరువాయి

చట్టం ముందు అందరూ సమానమేనని, ప్రజల భద్రతకంటే ఏదీ ముఖ్యం కాదని కాబట్టి తప్పు చేసినవారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ విషయం ఇలా ఉండగా డిసెంబర్ 4న బుధవారం రాత్రి పుష్ప 2 సినిమా ప్రీమియర్స్ కి అల్లు అర్జున్ హైదరాబాద్ లోని సంధ్య థియేటర్ కి సినిమా చూడటానికి వచ్చాడు. ఈ క్రమంలో థియేటర్ వద్దకి భారీగా అల్లు అర్జున్ ని చూడటానికి అభిమానులు వచ్చారు. దీంతో తొక్కిసలాట జరగడంతో రేవతి అనే మహిళ అక్కడిక్కడే మృతి చెందింది. దీంతో అల్లు అర్జున్, సంధ్య థియేటర్ యాజమాన్యంపై పలు సెక్షన్ల క్రింద కేసులు నందుకు చేసి అరెస్ట్ చేశారు. దీంతో సంధ్య థియేటర్ ఘటన తెలుగు రాష్ట్రాలలో హాట్ టాపిక్ గా మారింది.

## ముఖ్యమంత్రికి అల్లు అర్జున్ వెంటనే క్షమాపణ చెప్పాలి

టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ నిన్న ప్రెస్ మీట్ లో చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై ఎదురుదాడిగా మాట్లాడడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రికి అల్లు అర్జున్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తన ఇమేజ్ ను దెబ్బతీశారని అల్లు అర్జున్ మాట్లాడుతున్నారని... బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు తన లీగల్ టీమ్ ఒప్పుకోవడం లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని కోమటిరెడ్డి విమర్శించారు. తెలంగాణలో ఇకపై బెనిఫిట్ షోలు ఉండవని మంత్రి స్పష్టం చేశారు.

## అల్లు అర్జున్ కు బండి సంజయ్ సపోర్ట్

- మొదటి పేజి తరువాయి

ఇటీవల జరుగుతున్న పరిణామాలను చూస్తే... రేవంత్ రెడ్డి తెలుగు సినీ పరిశ్రమపై పగబట్టినట్టుగా ఉందని అన్నారు. పక్కా ప్లాన్ తో ఎంఐఎంతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం టాలీవుడ్ ఇండస్ట్రీని దెబ్బతీసే కుట్ర చేస్తోందనిని వ్యాఖ్యానించారు.
"తొక్కిసలాట ఘటనలో సమస్య ముగిసిన తర్వాత నిన్న ఎంఐఎం సభ్యుడితో అసెంబ్లీలో ప్రశ్న అడిగించుకున్నారు. ఆ ప్రశ్నకు సమాధానమిస్తున్నట్టుగా... ఓ సినిమా స్థాయిలో కథ అల్లి మరీ, మళ్లీ సమస్యను సృష్టించడం సిగ్గుచేటు. ఎంఐఎం ఒక ఐరన్ లెగ్ పార్టీ... గతంలో ఆ పార్టీ బీఆర్ఎస్ తో అంటకాగి, ఆ పార్టీని నిండా ముంచింది. అలాంటి పార్టీని నమ్ముకుంటే కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పట్టడం ఖాయం" అని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## అల్లు అర్జున్ నివాసంపై దాడిని ఖండించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాదులో టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ నివాసంపై దాడి జరగడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. సినీ ప్రముఖుల ఇళ్లపై దాడి ఘటనను ఖండిస్తున్నట్టు తెలిపారు. శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిందిగా రాష్ట్ర డీజీపీ, నగర పోలీస్ కమిషనర్ ను ఆదేశిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని హెచ్చరించారు. సంధ్య థియేటర్ ఘటనలో సంబంధం లేని పోలీసు సిబ్బంది స్పందించకుండా ఉన్నతాధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు.

## 'అతి' భద్రత అక్కర్లేదు

**ట్రాఫిక్ నిలిపివేతపై ఆరా**

తన కోసం ఎక్కువ సమయం ట్రాఫిక్ నిలిపివేయొద్దంటూ బాధ్యతలు చేపట్టిన తొలి రోజే చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. అది సరిగ్గా అమలవుతుందా? లేదా అనేది స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. కాన్వాయ్‌లో ఆయన ప్రయాణిస్తున్నప్పుడు ఎక్కడైనా ట్రాఫిక్ ఎక్కువగా నిలిచిపోయినట్లు గమనిస్తే అధికారులను ఆరా తీస్తున్నారు.

ఇటీవల పోలవరం ప్రాజెక్టును సందర్శించిన చంద్రబాబు.. అక్కడ తన బందోబస్తు కోసం భారీగా పోలీసులను మోహరించటం చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. భారీ బందోబస్తు అక్కర్లేదని, డ్రోన్ల ద్వారా భద్రత పర్యవేక్షించాలని సూచించారు.

తాను ప్రైవేటు కార్యక్రమాలకు వెళ్తున్నప్పుడు పరిమిత సిబ్బందినే భద్రత కోసం పెట్టాలని చంద్రబాబు ఆదేశించారు. వివాహాలు, ఇతర శుభకార్యాలకు అనవసర ఆంక్షలు పెడితే ఆ కార్యక్రమాలకు వచ్చే వారికి అసౌకర్యం కలుగుతుందని, ఇలాంటి ప్రాంతాల్లో బందోబస్తు హడావుడి తగ్గించాలని సూచించారు.

**డ్రోన్‌తో భద్రత, నిఘా**

**భద్రతకు ఉపయోగించే డ్రోన్**

ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం, పరిసర ప్రాంతాల్లో భద్రత, నిఘా కోసం అత్యాధునిక సాంకేతికతతో కూడిన డ్రోన్ ఏర్పాటు చేశారు.

ఈ డ్రోన్ రెండు గంటలకోసారి పైకి ఎగురుతుంది. ఆ పరిసరాలన్నింటినీ నిశితంగా గమనించి, దృశ్యాల్ని చిత్రీకరిస్తుంది.

సాధారణ పరిస్థితుల కంటే భిన్నంగా ఎక్కడైనా కదలికలున్నా, కొత్త వస్తువులు, అనుమానాస్పద వస్తువులు కనిపించినా వెంటనే మానిటరింగ్ బృందానికి సందేశం పంపుతుంది.

డ్రోన్ పంపించే డేటాను విశ్లేషించటం ద్వారా.. సీఎం ఇంటి పరిసర ప్రాంతాల్లో భద్రతను అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

ఈ సాంకేతికత వల్ల తక్కువ భద్రత సిబ్బందితో కూడా నాణ్యమైన పని జరుగుతోంది.

## ప్రయివేట్ రంగంలో గిరిజన రిజర్వేషన్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి.

- రాజ్యాంగం కల్పించిన హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి.
- సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 22,** పాల్వంచ మండలం రంగాపురం లో సేవాలాల్ సేన మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్రయివేట్ రంగంలో గిరిజన రిజర్వేషన్లను అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు భారత రాజ్యాంగం కల్పించిన గిరిజన హక్కుల ను పకడ్బందీగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని అన్నారు ఉద్యోగాల నుంచి గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దూరం చేస్తుందని అన్నారు ప్రైవేటీ కరణ పెరగడంతో ప్రభుత్వ ఉద్యోగాల లో భారీగా కోత జరుగుతుందని ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు గిరిజన హక్కులు ఉద్యోగాలపై దాడికి పూనుకుంటుందని ధ్వజమెత్తారు అలాగే గిరిజన భూములను అక్రమంగా గుంజుకుంటుందని దుయ్యభట్టారు వీటిపై సేవాలాల్ సేన పోరాటాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు గిరిజన యువతి యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు దూరం అవుతున్నారని అన్నారు అందుకు ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల విధానాలేనని స్పష్టం చేశారు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు హక్కును కూడా తీవ్రంగా పలచన చేయడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు గిరిజన జనాభా ప్రతిపాదికగా రిజర్వేషన్లు అమలు చేయాలని కాంట్రాక్ట్ డైలీవేజ్ క్యాజువల్ ఔట్సోర్సింగ్ ఇలా అన్ని ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రైవేట్ రంగానికి రిజర్వేషన్ విస్తరించాలని ప్రభుత్వ విభాగాలు ప్రభుత్వ రంగ సంస్థలు టీచింగ్ ఇతర అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలో బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యుల రైజ్ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ కిషన్ నాయక్ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఆత్మీయ కుటుంబ సభ్యున్ని పరామర్శించిన భద్రాచలం ఎమ్మెల్యే డా తెల్లం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 22,** దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్ననల్లబెల్లి గ్రామ వాస్తవ్యులు, ఆత్మీయ కుటుంబ సభ్యులు,పెద్దలు కోడికృష్ణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంగా ఆదివారం వారింటికి చేరుకొని ఆత్మీయంగా పరామర్శించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు "తెల్లం వెంకటరావు.

ఈ కార్యక్రమంలో గౌరవ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, మండల అధ్యక్షులు లంకా అబ్బులు, మట్ట శివాజీ పాయం వెంకటేష్ కుంజ శ్రీనివాస్ రావు, తోట రమేష్ కనితి సమ్మయ్య కోడి చంటి, లంక శివ, శ్రీధర్,మందిరము కమిటీ నిర్వహుకులు క్రైస్తవ ఆత్మీయ కుటుంబాలు, గ్రామస్థులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ది లీడర్ సింగరేణి సి యం డి బలరాం.

- మణుగూరు టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి.



**సికె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 22:**సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం సారథ్య పాలనలో సింగరేణి సంస్థ కు జాతీయ స్థాయిలో అత్యుత్తమ పర్యావరణహిత మైనింగ్ మరియు సోలార్ ఉత్పాదక సంస్థగా ప్రతిష్టాత్మక ఎనర్షియా అవార్డు లభించడం పట్ల మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి హర్షం వ్యక్తం చేశారు. ఎనర్షియా 17వ పర్యావరణ మైనింగ్ మరియు సాంప్రదాయేతర ఇంధన వనరుల జాతీయస్థాయిలో ఇండియాస్ బెస్ట్ అండ్ మోస్ట్ సస్టైనబుల్ కోల్ మైనింగ్ అండ్ ఆపరేషన్ విత్ రెన్యువబుల్ ఎనర్జీ అనే అవార్డు సింగరేణి ఆవిర్భావ దినోత్సవం ముందు రోజే సింగరేణి సంస్థకు లభించడం సి యం డి బలరాం అంకితభావ పనితీరుకు నిదర్శనం అని తెలిపారు. సంస్థను ప్రగతి పథంలో నడిపిస్తూ అద్భుతమైన వృద్ధిరేటును సాధించడమే కాకుండా కార్మిక సంక్షేమం పట్ల చిత్తశుద్ధిగా వ్యవహరించే అధికారి సింగరేణి సంస్థకు లభించడం సంతోషించదగ్గ విషయమన్నారు. కార్మికులను, అధికారులను సమన్వయ పరచి నిర్దేశించిన లక్ష్యాల సాధనలో సంస్థను అత్యున్నత స్థాయిలో ఎదగడానికి విశేష కృషి చేస్తున్న బలరాం తన సారథ్యంలో సింగరేణి సంస్థ రానున్న రోజుల్లో మరిన్ని అవార్డులు సాధించాలని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. సింగరేణి ప్రగతి కోసం కష్టించి పని చేస్తున్న ప్రతి ఒక్కరికి మణుగూరు టి బి జి కె యస్ తరుపున సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెను విరమింప చేయాలి.-టి పి టి ఎఫ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 22,**గత రెండు వారాల నుండి తమ సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ల కార్యాలయాల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెను విరమింప జేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రామాచారి, జిల్లా కార్యదర్శి బి.రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు వి.సరియా లు ప్రభుత్వాన్ని కోరారు. పాత పాల్వంచ లోని ఐడిఓసి కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించి ఎం.రామాచారి, బి.రమేష్, వి.సరియ లు మాట్లాడుతూ.... రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల మాదిరిగా కే జీ బీ వీ లలో బోధన బోధనేతర సిబ్బంది విధులు నిర్వహిస్తూ, తక్కువ జీతంతో ఏళ్ల తరబడి పనిచేస్తున్న వీరి శ్రమను గుర్తించి వెంటనే రెగ్యులర్ స్కేల్ ఇవ్వాలని, మండల స్థాయిలో సిఆర్పి ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు మొదలైన ఉద్యోగులు ఎంతోకాలంగా వారి హెూదాల తో నిమిత్తం లేకుండా అన్ని పనులు నిర్వహిస్తూ విద్యా శాఖకు వన్నెతెస్తున్నారని, వీరికి కూడా రెగ్యులర్ స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న సుప్రీంకోర్టు తీర్పును వర్తింపజేయాలని, పిఆర్సి కమిషనర్ సిఫారసు ప్రకారం కనీస వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయం కల్పించాలని, ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగా అన్ని సెలవులను వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. వీరి సమ్మె ఉధృతమై విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నిరసన వ్యక్తం కాకముందే వీరి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై టి పి టి ఎఫ్ చే ప్రచురించబడిన కరపత్రమును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కె.నర్సయ్య బి సుధాకర్ టి.హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 22,** పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు ఆదివారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. మరియు అన్న ప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములను స్వీకరించారు. అదేవిధంగా భవాని దీక్షపరులు ఇరుమూడి కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించ బడినది. ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీ కుమారి ఆదేశాల మేరకు ఏర్పాటు చేయనైది. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహెూర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు సిబ్బంది పర్యవేక్షించినారు.

## టేకులపల్లి లో ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం





**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,డిసెంబర్ 22,** టేకులపల్లి మండలంలోని రామాలయం నందు అయ్యప్పస్వాముల మాలధారణ భక్తుల ఇరుముడి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్ - ఉమ హాజరై అయ్యప్ప స్వాముల ఆశీర్వాదం తీసుకొని పూలమాల లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి, గోల్యతండా మాజీ సర్పంచ్ బోడ నిరోషా మంగిలాల్, నాయకులు ఈది గణేష్, రెడ్య నాయక్,పోశాలు,సర్దార్, రవి,సంజయ్,సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలి.

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 22,**సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్ష కార్యదర్శులుగాఊయల ప్రవీణ్ పాయం వెంకన్న



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 22,**
ఇల్లందు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ 2వ రాష్ట్ర మహాసభ హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈరోజు జరిగింది. ఈమహాసభలో 16 మందితో ఏకగ్రీవంగా నూతన కమిటీని ప్రకటించగా 5 గురి సభ్యులను కోఆప్షన్ గా మహాసభ అనుమతి పొందిందనీ టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకార్యదర్శి షేక్ యాకుబ్ షావలి తెలిపారు. పాయం వెంకన్న రెండవసారి మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు వెంకన్న మీద మరి బాధ్యత పెరిగింది అన్నారు ఈ రాష్ట్రంలో ఉన్న ఆటో, లారీ జిబ్ టాక్సీ కార్ మ్యాజిక్ తదితర వాహన డ్రైవర్ల సమస్యలపట్ల ఐక్యంచేసి రాజీలేని పోరాటాన్ని నిర్వహించాలని అన్నారు. ఈ మహాసభలో సిద్ధూ చంద్రశేఖర్ రమేష్ మదార్ చింటూ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా కమిటీ లో భద్రాచలం పట్టణానికి దక్కిన ప్రాధాన్యత.

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా ఎంబి నర్సారెడ్డి..
- కమిటీ సభ్యులుగా గడ్డం స్వామి, బండారు శరత్ బాబు, సున్నం గంగా లు ఎన్నిక..

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 22,** ఉద్యమాల గడ్డయిన భద్రాచలం పట్టణానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐఎం మహాసభల లో సముచిత స్థానం దక్కిందని చెప్పాలి. ఈనెల 2021వ తేదీలలో ఇల్లందు పట్టణంలో రెండు రోజుల పాటు జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ ఎం మూడో మహాసభలో అత్యంత ప్రాధాన్యత గల నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియలో భద్రాచలం పట్టణానికి చెందిన ఎం. బి నర్సారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులుగా పార్టీ మాజీ పంచాయతీ ఫ్లోర్ లీడర్ బండారు శరత్ బాబు జిల్లా కమిటీ సభ్యులుగా సున్నం గంగా జిల్లా కమిటీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎంబి నర్సారెడ్డి గడ్డం స్వామి బండారు శరత్ బాబు సున్నం గంగ లు మాట్లాడుతూ అమరవీరుల త్యాగ ఫలితంగా భద్రాచలం డివిజన్ ఉద్యమం నిర్మితమైందని అన్నారు. రెండు రోజులపాటు జరిగిన జిల్లా మహాసభలలో నూతనంగా ఏర్పడ్డ జిల్లా కమిటీలోకి భద్రాచలం పట్టణ ఉద్యమ చరిత్ర నేపథ్యంలో దక్కిన ఈ సముచిత స్థానానికి తగినట్టుగానే ఉద్యమాలు నిర్మించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. భద్రాచలం పట్టణంలో నెలకొన్న సమస్యల పై అధ్యయనం చేసి పోరాటాలను రూపొందించుకొని పార్టీకి పూర్వక తీసుకువచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇల్లందు పట్టణంలో జరిగిన రెండు రోజుల మహాసభలో భద్రాచలం ఆనుకుని ఉన్న ఐదు పంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలపాలని తీర్మానం చేశామని అదేవిధంగా పట్టణాన్ని ముప్పు నుండి కాపాడేందుకు కరకట్ట పునర్మించాలన్న మరో తీర్మానానికి ప్రతినిధులు ఆమోదం పలికారని తెలిపారు. ఈ తీర్మానాల అమలు కోసం దశ వారి పోరాటాలకు పార్టీ ప్రణాళికను రూపొందిస్తుందని అన్నారు. సిపిఎం జిల్లా కమిటీలు భద్రాచలానికి దక్కిన సముచిత స్థానానికి అభ్యుదయ భావాదులు వామ పక్షవాదులు పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# రాష్ట్ర అభివృద్ధి కి వెన్నుముక సింగరేణి.

- కార్మికులు, అధికారులు, సిబ్బందికి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 22, సింగరేణి కాలరీస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బొగ్గు ఉత్పత్తి ద్వారా రాష్ట్ర, దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తూ, రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తోందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సింగరేణి వెన్నెముకగా నిలుస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. తెలంగాణలోని ఆరు జిల్లాల్లో లక్షల మంది ప్రజలకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా జీవనాధారంగా ఉన్న సింగరేణిని కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం చేయకుండా ఇతర రంగాలలోకి కూడా ప్రవేశించి మరింత విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ సుస్థిర భవిష్యత్ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, శ్రమశక్తిని చాటుతూ సంస్థను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకి తమవాలని ఆయన కోరారు.

## భద్రాచలం పట్టణంలోని వ్యక్తి ఆత్మహత్య.

- చప్పిడి దిగువ ఏరియాలో ఒక లాడ్జిలో వ్యక్తి ఆత్మహత్య....



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 22, భద్రాచలం పట్టణంలోని ఒక లాడ్జిలో ఆదివారం సాయంత్రం వీరస్వామి అనే వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తుంది. వయస్సు 30 నుంచి 35 వరకు ఉండొచ్చు అని సమాచారం. పాల్వంచ, వికలాంగుల కాలనీకి చెందిన వ్యక్తిగా సమాచారం. వృత్తిరీత్యా కార్ డ్రైవింగ్ చేస్తున్నట్లు తెలుస్తుంది. వీరస్వామి ఆత్మహత్యకు పాల్పడే ముందు తన గుండెలపై తన "భార్య ఫోటో " అంటించుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తుంది... పూర్తి వివరాలు తెలియాల్సి

## ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమశాఖ కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు నిరవదిక సమ్మెబాట.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 22,తెలంగాణ రాష్ట్రంలోనీ గిరిజన సంక్షేమ శాఖలో గత 24 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ రెసిడెన్సియల్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాను సారము గత మూడు రోజులుగా ఐటీడీఏ భద్రాచలం ప్రధాన గేటు ముందు కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల నిరవదిక సమ్మెబాట చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఐటీడీఏ భద్రాచలం పరిధిలోని గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా 278 మంది పనిచేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలు గా చాలీ చాలని వేతనాలతో, సుదూర ఏజెన్సీ ప్రాంతాల్లో, మారుమూల గిరిజన తండాలలో, గూడాలలో, అటవీ ప్రాంతంలో పనిచేస్తున్నారు.

ప్రభుత్వాలు మారిన మా బ్రతుకులు మారలేదు, ప్రజా ప్రభుత్వం అంటున్నారు కాని ఈ ప్రభుత్వంలో కూడా మా కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు న్యాయం జరగలేదు. అందుకనే రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్ట్ ఉపాధ్యాయులందరం సమ్మె బాట పట్టడం జరిగింది, మా యొక్క ప్రధానమైన డిమాండ్స్.. అర్హులైన కాంట్రాక్టు టీచర్లను క్రమ బద్ధీకరించాలి. మినిమం టైం స్కేల్ తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలి. ప్రతినెల 1వ తేదీన గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు పెంచాలని చెల్లించాలి. 61 సంవత్సరాలు నిండిన సిఆర్టి లకు 20 లక్షల రూపాయలు రిటర్మెంట్ బెనిఫిట్స్ను అందించాలి. సిఆర్టి లందరికీ హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలి. మహిళ సిఆర్టి లకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులను గుర్తింప చేయాలి.

మహిళా సి.ఆర్.టి లకు పిల్లల సంరక్షణ కోసం వేతనంతో కూడిన చైల్డ్ కేర్ సెలవులు ఇవ్వాలి. మా ఈ న్యాయ పరమైన డిమాండ్లను ప్రభుత్వం స్పందించి మా కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు న్యాయం జరగకపోతే మేం అందరం ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాము అని సి.ఆర్.టి జిల్లా గౌరవధ్యక్షులు శివ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.టి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాస్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు బి. సక్రాం, తోటి ఉపాధ్యాయులు రాజేష్, బాబూరావు, మురళీ, మహిళ ఉపాధ్యాయులు రమాదేవి, తార, జ్యోతి, ధన లక్ష్మీ, కమల, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం.

- ఎడమ కాలు విరిగి తీవ్రంగా రక్త స్రావం.
- త్రిబుల్ రైడింగ్ తో మితిమీరిన వేగం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 22,ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడింగ్ తో రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీ కొట్టడంతో ఎడమ కాలు విరిగి (ఫ్యాక్చర్) తీవ్రంగా రక్త స్రావం అయిన ఘటన శనివారం సాయంత్రం నర్సాపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నర్సాపురం గ్రామానికి చెందిన కనుకు వెంకటరామయ్య (73) భద్రాచలం నుండి వచ్చిన ఆటో దిగి రోడ్డు దాటుతుండగా చర్ల వైపు నుండి త్రిబుల్ రైడింగ్ మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో వెంకటా రామయ్య కు ఎడమ కాలు (ఫ్యాక్చర్) విరిగి తీవ్రంగా రక్త స్రావం కావడంతో స్థానికులు హుటా హుటిన 108 కు ఫోన్ చేసి భద్రాచలం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ప్రభుత్వ హాస్పిటల్ నందు ప్రథమ చికిత్స అందించి, వెంటనే దగ్గరలో ఉన్న ప్రవేట్ హాస్పిటల్ కు తరలించారు. ద్విచక్ర వాహనం నడుపుతున్న యువకులు మహమ్మద్ జాబీర్ (20), బోళ్ల హేమంత్ (21) అయ్యప్ప మాధవ్ (21) లకు కూడా స్వల్పంగా గాయాలు కావడంతో ప్రథమ చికిత్స తీసుకొని డిచార్జ్ అయినట్లు తెలిసింది. ఈ ముగ్గురు యువకులది చర్ల మండలానికి చెందిన వారిగా గుర్తించారు.

## పెండింగ్ దరఖాస్తుల పై దృష్టి సారించాలి.

ఎలక్ట్రోల్ అబ్జర్వర్ బాలమాయాదేవి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 22, ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అండ్ డిస్టిక్ మెజిస్ట్రేట్ జితేష్ వి. పాటిల్ తో కలిసి ఎలక్ట్రోల్ అబ్జర్వర్ బాలమాయాదేవి. స్పెషల్ సమ్మరీ రివిజన్ 20 -25, పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు విచ్చేసిన ఎలక్ట్రోల్ అబ్జర్వర్ బాలమాయదేవి కి పూల మొక్క ఇచ్చి కలెక్టర్ స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఆమెకు జిల్లాలో పోలింగ్ కేంద్రాలు, ఓటర్ ఐడి కార్డుల జారీ, పోలింగ్ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లు తదితర అంశాల గురించి వివరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు,

పెండింగ్లో ఉన్న ఫామ్ 6,7,8, లను వెంటనే పరిష్కరించాలని, దివ్యాంగ ఓటర్లను, గుర్తించాలని, షెడ్యూల్ ప్రకారం అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని, వారి యొక్క సలహాలు, సూచనలు ఎన్నికల కమిషన్కు పంపాలన్నారు, నాణ్యమైన ఓటరు ఏపిక్ కార్డులను ప్రింట్ చేసి పంపిణీ చేయాలన్నారు, ఓటర్ అవగాహన పై స్వీప్ ఆక్టివిటీస్, స్టార్ క్యాంపైనర్స్ ద్వారా డిగ్రీ కాలేజెస్, ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడికల్ కాలేజ్ అన్ని విద్యాసంస్థలలో కార్యక్రమాలు నిర్వహించి ఓటరు నమోదు ఓటు హక్కు పై అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు, అన్ని పోలింగ్ కేంద్రాలలో , దివ్యాంగుల కోసం ర్యాంప్స్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు, మరుగుదొడ్ల, విద్యుత్ సరఫరా సౌకర్యం, అన్ని మౌలిక వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు,

ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, తాసిల్దార్లు, ఎలక్షన్ సూపరిడెంట్ రంగ ప్రసాద్, మరియు బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఉత్సవాలకు రండి...

- జిల్లా కలెక్టర్ కు ఆలయ ఈవో ఆహ్వానం ..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 22, జనవరి 9,10 తేదీల్లో జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ప్రత్యేక అతిధిగా హాజరు కావాలని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈవో రమాదేవి ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ను ఐడీఓసీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు ఆహ్వాన పత్రిక అందించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భద్రాచలం ఆలయ ఈవోను ముక్కోటి ఉత్సవాల సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. భక్తులకు తాగునీరు, వసతి, వైద్య, భద్రత సదుపాయాలు వంటివి అందుబాటులో ఉంచాలని చెప్పారు. ముక్కోటి వేడుకల ఏర్పాట్లు భక్తులు మెచ్చేలా ఉండాలన్నారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని సూచించారు ...

## తుంబూరు దయాకర్ రెడ్డి మనవడిని ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి



సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మనవడు ( పెద్ద కూతురి కుమారుడు ) అన్నప్రాశన వేడుకకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. నగరంలోని గొరిల్లాపార్క్ లో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీ రఘురాం రెడ్డి వెళ్లి.. దయాకర్ రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులతో కలిసి చిన్నారిని మనసారా దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యలపై స్పందించే సిపిఐకె ప్రజా మద్దతు.

- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాం.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- కూనంనేని సమక్షంలో పాత కొత్తగూడెంకు చెందిన 60 కుటుంబాలు సిపిఐలో చేరిక.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 22,కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ వాటి పరిస్కారాని కి అనునిత్యం శ్రమిస్తున్న సిపిఐకి రోజు రోజుకి ప్రజాదరణ పెరుగుతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పాత కొత్తగూడెం ఏరియా 2, 3, 4వార్డుల కు చెందిన 60 కుటుంబాల వారు విద్యానగర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో కూనంనేని సమక్షంలో సిపిఐ లో చేరారు, వీరికి ఎర్ర కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని, బస్తేలను అభివృద్ధి చేస్తున్నామని, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎర్ర జెండా వైపు ఆకర్షితులవుతున్నారని, దీన్ని చిరస్థాయిగా నిలుపుకుంటామన్నారు. నూతనంగా పార్టీలో చేరుతున్న నాయకులు ప్రజా క్షేత్రంలో పని చేయాలని, ప్రజల్లో మమేకమైతేనే పార్టీకి మరింత ఆదరణ పెరుగుతుందన్నారు. భవాని, నాగేంద్ర, మందా గణేష్, నరేష్ తదితరుల నేతృత్వంలో 60 కుటుంబాల వారు సిపిఐలో చేరినవారి లో వున్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిలారు ప్రసాద్, కొండా స్వామి, యాంత్ర మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యసాధన తో నైపుణ్యత పెరుగుతుంది.

- జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 22, మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ మరియు గేమ్స్ అసోసియేషన్ 45వ వార్షికోత్సవ వేడుకలు పి వీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించారు.

ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ ప్రసంగిస్తూ.. సానపట్టిన కొద్ది పరికరం పదును తేలినట్టు సాదన చేసిన కొద్ది నైపుణ్యత మెరుగౌతుంది. కాబట్టి మణుగూరు ఏరియా సింగరేణి కార్మిక క్రీడకారులు నిత్య సాధనతో నైపుణ్యత పెంచుకొని ఈ సంవత్సరం కంటే రానున్న రోజుల్లో రీజనల్, కంపెనీ మరియు కోల్ అండియా స్థాయిలో రెట్టింపు బహుమతులు సాధించి మణుగూరు ఏరియా అధిక ఉత్పత్తి లోనే కాదు, క్రీడా రంగం లోనూ అగ్రభాగం లో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. జనరల్ మేనేజర్ తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ... క్రీడాకారుల శిక్షణకు అవసరం అయ్యే అన్నీ రకాల సౌకర్యాలు, సహకారం యాజమాన్యం ద్వారా అందేలా తగు చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. డ్యూటీ లోనూ క్రీడల లోనూ కావలసింది ఏకాగ్రత, పట్టుదల, క్రమశిక్షణ, అంకితభావం. వీటిని అనుసరిస్తూ ఉంటే రెండింటి లక్ష్య సాదన ఎంతో సులువు అవుతుంది అలాగే ఆరోగ్య పరిపుష్టి సిద్ధిస్తుంది, ఏరియా సింగరేణి ఉద్యోగ క్రీడ కారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మేటి క్రీడా కారులుగా గుర్తింపు పొందాలని ఆయన తెలియచేసారు.

అనంతరం జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఇతర అధికారులు గుర్తింపు సంఘం నాయకుల మరియు ప్రాతినిధ్య సంఘం నాయకుల చేతుల మీదుగా మణుగూరు ఏరియా గనులు, డిపార్ట్మెంట్ల మద్య జరిగిన ఏరియా లెవల్ క్రీడా మరియు సాంస్కృతిక పోటీలలో విజేతలైన కార్మికులకు బహుమతుల ప్రదానం జరిగింది.

ఈ వేడుకలో ఎస్ ఓ టు జి ఎం డి శ్యామ్ సుందర్ , ఏజిఎం (సివిల్) డి వెంకటేశ్వర్లు, డిజిఎం (పర్సనల్) మరియు చీఫ్ కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ ఎస్ రమేశ్ , ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు , డబ్ల్యూ పి ఎస్ మరియు జి ఏ గౌరవ కార్యదర్శి, డివై. పిఎం, పి.బి. అవినాష్ , సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, గుర్తింపు సంఘం నాయకులు మేకల ఈశ్వర్, స్పోర్ట్స్ సుపర్వైసర్ జాన్ వెస్లీ, స్పోర్ట్స్ కోర్డినేటర్ ఆర్ శ్రీనివాస్, మరియు ఏరియా క్రీడా కారులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలను డిప్యూటీ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 22,దుమ్ముగూడెం మండలం ఆర్లగూడ గ్రామంలో డిప్యూటి డైరెక్టర్ మణెమ్మ ఎ హెచ్ ఎస్ ఆర్లపదం పాఠశాలను అకస్మిక తనిఖీ చేశారు. న్యూ డైట్ మెనూ పరిశీలించి, తగు సూచనలు చేశారు. పదవ తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయుల తో ఫలితాల సాధన కోసం సూచనలు చేసి, విద్యార్థులు తో సమావేశమై వారికి చదువు మొక్క ఆవశ్యకత తెలియ చేశారు. న్యూ మెనూ అదే విధంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. పదవ తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయులు పరీక్షలలో సి. డి. ఈ గౌడు విద్యార్థులను ఏ , గ్రేడ్, బి లోకి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్చెమ్ కారం, సోమశేఖర్, వార్డెన్ వసంతం, సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మణ రావు, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు జిల్లాస్థాయిలో.

- కిసాన్ సేవా రత్న అవార్డు అందుకున్న.
- వలిగొండ మండలం మాజీ జడ్పీటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి.



సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 22.
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ. గాంధీ విజ్ఞాన ప్రతిష్ఠన్. జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు కార్యక్రమనీకి ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి..
సమక్షంలో వలిగొండ మండలం మాజీ జెడ్పిటిసి మరియు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాటికి పద్మ అనంతరెడ్డి కిసాన్ సేవా రత్న అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. భువనగిరి ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి.ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. రాష్ట్ర నాయకులు మోత్కుపల్లి నరసింహులు.రాష్ట్ర నాయకురాలు కల్వ సుజాత.గాంధీ గ్లోబల్ ఫ్యామిలీసభ్యులు కోదండరాం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాజేందర్ రెడ్డి. పానుమట్టి పావని జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్లవెంకటేశం.. కవి రచయిత పులిగిల్ల వాస్తవ్యులు.వాకిటి రాంరెడ్డి. వేణు రెడ్డి. భవాని రెడ్డి.మరియు జిల్లా అధికారులు కలెక్టర్ హనుమంతరావు.అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు.జిల్లాల నుండి మరియు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో రైతులు రైతు కుటుంబ సభ్యులు.
గాంధీ వేషధారణీ లో చిన్నారులు పాల్గొన్నారు.

### కిసాన్ సేవా రత్న అవార్డు అందుకున్న.
### వలిగొండ మండలం మాజీ జడ్పీటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి.



సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 22..యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ. గాంధీ విజ్ఞాన ప్రతిష్ఠన్. జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు కార్యక్రమనీకి ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి..
సమక్షంలో వలిగొండ మండలం మాజీ జెడ్పిటిసి మరియు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాటికి పద్మ అనంతరెడ్డి కిసాన్ సేవా రత్న అవార్డు అందుకున్నారు.
ఈ కార్యక్రమానికి.
భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. భువనగిరి ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి.ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. రాష్ట్ర నాయకులు మోత్కుపల్లి నరసింహులు.రాష్ట్ర నాయకురాలు కల్వ సుజాత.గాంధీ గ్లోబల్ ఫ్యామిలీసభ్యులు కోదండరాం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాజేందర్ రెడ్డి. పానుమట్టి పావని జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్లవెంకటేశం.. కవి రచయిత పులిగిల్ల వాస్తవ్యులు.వాకిటి రాంరెడ్డి. వేణు రెడ్డి. భవాని రెడ్డి.మరియు జిల్లా అధికారులు కలెక్టర్ హనుమంతరావు.అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు.జిల్లాల నుండి మరియు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో రైతులు రైతు కుటుంబ సభ్యులు.
గాంధీ వేషధారణీ లో చిన్నారులు

## పెబ్బేరు వనపర్తి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే....

సైడ్ డ్రైనేజీ మరియు కరెంటు పోల్స్ షిఫ్టింగ్ పనులకు శ్రీకారం...



పెబ్బేరు డిసెంబర్22 (సి కే న్యూస్)
కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.పెబ్బేరు వనపర్తి రోడ్డు విస్తరణలో భాగంగా ఆదివారం కరెంట్ పోల్ సిఫ్టింగ్ మరియు ఇరువైపులా డ్రెయిన్ నిర్మాణ పనులకు నూతనంగా నిర్మించబోయే ప్రధాన రహదారికి రోడ్డుకు ఇరువైపుల దానికి అగు వ్యయం టఫ్ఐడీసీ నిధులతో రూ 2.80 కోట్లతో సైడ్ డ్రైనేజీ,రూ 22 లక్షలతో కరెంటు పోల్స్ షిఫ్టింగ్ పనులకు వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి పోలీస్ స్టేషన్ కాంపౌండ్ దగ్గరలో అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు.అతి త్వరలోనే రోడ్ నిర్మాణానికి అవసరమగు నిధులు కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఇట్టి పనులకు ప్రదానంగా సంబదం ఉన్న మిషన్ భగీరథ మరియు పంచాయితీ రాజ్ అధికారులతో వారి పనులు పూర్తి చేసుకోమని మాట్లాడామని వారు తెలిపారు.కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను పక్కా అమలు చేసిందని వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీతోనే దేశ భవిష్యత్తు ఉంటుందన్నారు. రైతుల సంక్షేమం కోసం కృషి చెసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్,వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ ప్రమోదిని రెడ్డి,వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి,కౌన్సిలర్లు మంద అక్కమ్మ,ఎల్లస్వామి,అశ్విని, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్,శివ సాయి,యుగంధర్ రెడ్డి,సత్యనారాయణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,వెంకట రమణ,కావలి చిన్నోడు,గొడుగు పెద్ద ఎల్లస్వామి,మడ్డి ఎల్లస్వామి, దాది రాముడు,దారపోగు వెంకటేష్, బెరికీ లక్ష్మణ్, పిట్ట రాముడు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో అధికారికంగా జి. వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమం

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్– 22:కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం అధికారికంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా దేశానికి సేవలు అందించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని, ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. స్వర్గీయ వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన



ఆశయాల సాధనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.
ఈ వర్ధంతి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ తండ్రికి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఘన నివాళి

– స్వామి గురునాథం అంత్యక్రియల్లో పాల్గొన్న రామ సహాయం

సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం: నగరంలోని ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ తండ్రి స్వామి గురునాథం మృతి చెందగా.. ద్వారకా నగర్ లోని వారి నివాసానికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి వెళ్లి.. మృతదేహం వద్ద ఘన నివాళులర్పించారు. స్వామి రమేష్ ను పరామర్శించి.. వివరాలు తెలుసుకున్నారు. స్వామి గురునాథం సతీమణి ఏసు లక్ష్మి, కుమారులు స్వామి అచ్యుతరావు, వెంకట్రావ్, రవికుమార్ లను ఓదార్చారు. దశాబ్దాల కాలం నుంచి వీరి కుటుంబంతో స్నేహం ఉందని, మంచి వ్యక్తిని కోల్పోయామని ఈ సందర్భంగా ఎంపి రఘురాంరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
మంత్రి తుమ్మలతో కలిసి ఎంపీ పరామర్శ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి.. స్వామి రమేష్ కుమార్,



ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వామి గురునాథం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ప్రముఖ న్యాయవాది ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, నాయకులు నెల్లూరి భద్రయ్య, షేక్ ఖాజామీయా, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మల్కాజ్గిరి ఆఫీసులో
## %ఱ=ూ ( ణ%) ప్రజా సంకల్ప పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



సికే న్యూస్ :హైదరాబాద్ మల్కాజ్గిరి ఆఫీసులో తెలంగాణ రక్షణ సమితి ఆధ్వర్యంలో జరిగే ప్రజా సంకల్ప పాదయాత్ర పోస్టర్ను పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ఆవిష్కరించారు
మన నీళ్లు, మన నిధులు, మన నియామకాలతో ఏర్పడిన తెలంగాణ నిరుద్యోగ సమస్యలతో, రైతాంగ సమస్యలతో, విద్యుత్ సమస్యలతో, వ్యవసాయ రంగ సమస్యలతో, సేవా రంగ సమస్యలతో, పారిశ్రామిక సమస్యలతో సతమతమవుతున్నది
నిరుద్యోగుల సమస్యలను తెలుసుకోవడానికి, రైతాంగ సమస్యలను తెలుసుకోవడానికి, వృద్ధుల, వికలాంగుల, వితంతువుల, సబ్బండ వర్గాల సమస్యలు తెలుసుకోవడానికి పాదయాత్రను ప్రారంభిస్తున్నాం
ప్రజా సంకల్ప పాదయాత్ర జనవరి 17,2025న భద్రాచలం రామాలయంలో పూజలతో ప్రారంభమై వచ్చే సంవత్సరం జనవరి 17, 2026న చిలుకూరి బాలాజీ దేవాలయ పూజలతో ముగింపు చేసుకొని అదే రోజు హైదరాబాద్ ఎల్బీనగర్లో భారీ బహిరంగ సభతో ముగుస్తుంది
ప్రజా సంకల్ప పాదయాత్ర తెలంగాణ 33 జిల్లాలలోని ప్రతి పల్లెను తాకుతూ పట్టణాలలో ప్రవేశించి అన్ని సమస్యలు తెలుసుకునే విధంగా తెలంగాణ మొత్తం 5280 కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగుతుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు
ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కంచర్ల మంజుషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గద్దెల లక్ష్మి, వ ల్లూరి శ్రీలత, పోచబోయిన రేఖ, కొత్తపల్లి శారద, స్టేట్ జనరల్ సెక్రటరీ సింగరాజు శ్యామల తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి..

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:దిన దినాభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తూ అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వపరంగా మంజూరు చేయిస్తున్నట్లు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని 57వ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ టీయూఎఫ్ఐడీసీ రూ.100 కోట్ల నిధులతో ఖమ్మం నగరంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. దీన్లో భాగంగా చారిత్రక ఖిల్లా అభివృద్ధికి రూ.15 కోట్లతో రోప్ వే నిర్మాణం చేపడతామన్నారు. వీటికి అదనంగా మరో 15 కోట్ల మంజూరుకు ముఖ్యమంత్రి అడిగామన్నారు. తద్వారా నగర ప్రజలతో పాటు చుట్టుపక్కల వారికి పర్యాటకంగానూ అనువుగా ఉంటుందన్నారు. దీనికి తోడు వెలుగుమట్ల అర్బన్ పార్కు 550 ఎకరాలను పూర్తిగా అభివృద్ధి చేసి భవిష్యత్తులో దానిని జంతుప్రదర్శనశాలకు అనువుగా మార్చనున్నట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. నగరంలో క్రీడల అభివృద్ధి కోసం ఆధునిక సింథటిక్ రన్నింగ్ ట్రాక్ కు 8.5 కోట్లను మంజూరు చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. దీంతోపాటు నగరంలో మోడరన్ శ్లాటర్ హౌస్ నిర్మాణం కోసం రూ. 8 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రాపర్తి నగర్ నుంచి డంపింగ్ యార్డ్ అప్రోచ్ రోడ్డు కోసం రూ.1.15 కోట్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. వీటితోపాటు నగరంలోని అన్ని డివిజన్లలో పలు రోడ్లు డ్రైన్ల నిర్మాణం కోసం రూ. 50 కోట్లు కేటాయించి, పనులు కూడా మొదలుపెట్టినట్టు మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

**రూ.220 కోట్లతో తాగునీటి సరఫరా పథకం మంజూరు..**

ఖమ్మం నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని వారి దాహార్తిని తీర్చడం కోసం రూ .220 కోట్లతో తాగునీటి సరఫరా అభివృద్ధి పథకం మంజూరు చేయనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. దీనిలో భాగంగా రెండు కోట్ల 60 లక్షల లీటర్ల సామర్థ్యం గల 18 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపడతామన్నారు. దీంతోపాటు నగరంలో అంతర్గతంగా 200 కిలోమీటర్ల పైప్ లైన్ నిర్మాణం కూడా చేపట్టనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఫలితంగా 23,200 కొత్త నీటి కుళాయిల మంజూరుకు అవకాశం లభిస్తుందన్నారు.

**రూ.249 కోట్లతో భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థకు శ్రీకారం**

ఖమ్మం నగరంలో అమృత్ పథకం కింద రూ. 249 కోట్లతో భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థ నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ పథకం ఇప్పటికే మంజూరు అయిందని పనులు త్వరలో మొదలుపెట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. దీంతోపాటు రానున్న రోజుల్లో సమగ్ర భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థ నిర్మాణం కోసం, వరద నివారణ చర్యల డిపిఆర్లు తుది దశలో ఉన్నట్లు వెల్లడించారు. వీటితోపాటు మున్నేరు వరద బారిన పడకుండా అవసరమైన రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సంప్రదించి నిపుణుల కమిటీకి పంపినట్లు వెల్లడించారు.



## "కూచిపూడి"ఆశాకిరణం.

- నృత్యంలో రాణిస్తున్న బంగారు తల్లి"తన్విక".
- ప్రఖ్యాత వేదికలపై ప్రదర్శనలు.
- ప్రముఖుల దీవెనలను పొందిన చిన్నారి.



సంగారెడ్డి జిల్లా, సి కే న్యూస్ నైపుణ్యం ఎవరి సొత్తూ కాదు. ప్రతి మనిషిలో ఓ కళ దాగుంటుంది. ఆ కళను గుర్తించి వెలుగులోకి తెస్తే ప్రతి ఒక్కరూ ఆయా రంగాల్లో కుదురుకుంటారు. ఇందులో సందేహమే లేదు. అయితే చిన్న వయసు నుంచే చిన్నారుల్లోని నైపుణ్యాన్ని పసిగట్టి ఆయా రంగాల్లో శిక్షణ ఇప్పిస్తే ఖచ్చితంగా ఆ బాలలు తాము నచ్చిన రంగాల్లో తిరుగు లేకుండా సాగిపోతారు అనడానికి ఉదాహరణే ఈ చిన్నారి నలగండ్ల తన్విక రెడ్డి. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం ముత్తంగి గ్రామానికి చెందిన నలగండ్ల గోవింద్ రెడ్డి, స్వేత దంపతుల కుమార్తె తన్విక రెడ్డి తన వయస్సు మూడు సంవత్సరాలు ఉన్నప్పటినుండే కూచిపూడి నృత్యం పై మక్కువ చూపించడంతో ఆమె తల్లిదండ్రులు ఆ గ్రామ సమీపంలో ని ఇస్నాపూర్ చౌరస్తాలో గల సిరిమువ్వ కూచిపూడి అకాడమీ లో చేర్పించారు. అయితే ఆ చిన్నారి ఉత్సాహాన్ని పసిగట్టిన కూచిపూడి అకాడమీ నృత్య అధ్యాపకురాలు అను చిన్నారి ఉత్సాహానికి అనుగుణంగా కూచిపూడి నృత్యంలో మెలకువలు నేర్పుతూ అనతి కాలంలోనే ఆ చిన్నారి కూచిపూడి నృత్యంలో ఎంతో పేరు సంపాదించింది. ఇందులో భాగంగా శ్రీశైలం, బాసర, స్వర్ణగిరి వంటి పుణ్య క్షేత్రాలలో ప్రదర్శనలిచ్చి ప్రముఖుల చేత బలా అనిపించుకుంది. అంతేకాకుండా రవీంద్ర భారతి, శిల్పకళావేదిక, త్యాగరాయ గానసభ, బిర్లా ఆడిటోరియం లలో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి అందరి మెప్పు పొందింది. అంతే కాకుండా ఆదివారం నాడు చిలుకూరు బాలాజీ దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తన్విక కూచిపూడి నృత్యం పై తనకున్న మక్కువను చాటింది. ఈ చిన్నారిని ప్రోత్సహిస్తే మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించడం తథ్యం. తన్విక రెడ్డి నీ ఆమే కుటుంబ సభ్యులు, పాఠశాల యాజమాన్యం, కూచిపూడి అకాడమీ యాజమాన్యం, ప్రోత్సహిస్తే ఎంతోమంది చిన్నారులకు తన్విక రెడ్డి ఆదర్శంగా నిలుస్తారు అనడంలో సందేహం లేదు. ఇంత చిన్న వయసు నుండి కూచిపూడిలో మెలకువలు నేర్చుకొని ప్రదర్శనలు ఇస్తున్న ఆ చిన్నారి ని అభినందిద్దాం.

# నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- సంక్రాంతి నుంచి ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు
- నగరానికి నీటి సరఫరా కోసం 220 కోట్లతో అమృత్ ద్వారా పనులు
- మున్నేరు నదికి రెండు వైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మాణానికి నిపుణుల కమిటీ ఏర్పాటు
- డంపింగ్ యార్డ్ రోడ్డు విస్తరణకు కోటి 15 లక్షలు, స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్లు మంజూరు
- మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 57వ డివిజన్ రమణగుట్టలో సీసీ రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం, డిసెంబర్ 22:**ఖమ్మం నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

ఆదివారం మంత్రి, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 57 వ డివిజన్ రమణ గుట్టలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 85 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అభివృద్ధి పనులకు, రోడ్డుకు భూమి ఇచ్చిన మదన్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు నిర్మాణం బాగా ఉంటే భూముల ధరలు పెరుగుతాయని అన్నారు. భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు పేదలకు సహాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, సంక్రాంతి నుంచి ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం కృషి చేస్తుందని, హౌసింగ్ శాఖ మన జిల్లా మంత్రి దగ్గర ఉంది కాబట్టి ఖమ్మంలో అధికంగా కేటాయింపు ఇవ్వాలని, నగరంలో జనాభా పెరిగిందని పేదలు ఎక్కువగా ఉన్నారని, ఇక్కడ అధికంగా మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.

రాబోయే 4 సంవత్సరాలలో పేదలకు గతంలో లాగా కాలనీలలో ఇండ్లు నిర్మించి అందించడం జరుగుతుందని అన్నారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందకపోతే స్థానిక ప్రజాప్రతినిధులు, కమీషనర్ ని కలవాలని, అర్హులందరికీ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నగరానికి నీటి సరఫరా కోసం 220 కోట్లతో అమృత్ క్రింద పనులు ప్రారంభిస్తామని అన్నారు.

ఖమ్మం నగరంలో వరదల కారణంగా ముంపు రాకుండా ఉండేందుకు పనులు చేపట్టేందుకు 250 కోట్లు మంజూరు చేసామని, త్వరలో పనులు ప్రారంభించి రాబోయే వర్షాకాలంలో అటువంటి పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. మున్నేరుకు రెండు వైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మొన్న వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకుని నూతనంగా నిపుణుల కమిటీచే అంచనాలు తయారు చేస్తున్నామని అన్నారు.

డంపింగ్ యార్డ్ రోడ్డు విస్తరణ కోసం కోటి 15 లక్షలు మంజూరు చేశామని అన్నారు. నగరంలో స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్లు మంజూరు చేసామని, 500 ఎకరాలలో ఉన్న వెలుగు మట్ల అర్బన్ పార్కును నెహ్రూ జూలాజికల్ పార్క్ లాగా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఖమ్మం ఖిల్లా వద్ద పదిహేను, ఇరవై కోట్లు ఖర్చు పెట్టి రోప్ వే ఏర్పాటు చేయడానికి, అక్కడ కొంత సమయం ఆహ్లాదంగా గడిపే పరిస్థితులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.

డివిజన్ ల వారీగా అవసరమైన చోట నూతన రోడ్లు, డ్రైయిన్లు మంజూరు చేస్తున్నామని, వీటిని నాణ్యతతో నిర్మించి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా అధికారులు పని చేయాలని అన్నారు. రహదారుల వెంబడి, ప్రభుత్వ భూములలో ఆక్రమణలు జరుగుతుంటే మొదటి స్థాయిలోనే అధికారులు అరికట్టాలని, లేనిపక్షంలో అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

నగరంలో పారిశుధ్య చర్యలు మరింత మెరుగ్గా అమలు కావాల్సిన అవసరం ఉందని, కార్పొరేటర్లు బాధ్యత తీసుకొని తమ డివిజన్ లు అందంగా తీర్చిదిద్దాలని, అవసరమైన చోట మొక్కలు ఏర్పాటు చేసి సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దాలని అన్నారు. 57వ డివిజన్ లో నూతనంగా అంగన్వాడి కేంద్రం మంజూరు చేస్తామని, ఇక్కడ అవసరమైన విద్యుత్ స్తంభాలు, అవసరమైన ప్రజలకు విద్యుత్ మీటర్లు ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు అవుతున్నాయని, ఇందిరమ్మ ఇండ్లు కూడా ప్రారంభమయ్యాయని, నిన్న కల్లూరు లో ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించామని అన్నారు. చక్కని ఎమ్మెల్యేను ఎన్నుకున్నారని, సమయాన్ని వృధా చేయకుండా నిరంతరం ప్రజల కోసం మంత్రి తుమ్మల పాటు పడతారని అన్నారు.

కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, నేడు 750 మీటర్ల రోడ్డు నిర్మాణం, 330 మీటర్ల డ్రైయిన్ నిర్మాణ పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసామని, వీటిని వారం రోజులలో ప్రారంభించి మూడు నెలలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకువస్తామని అన్నారు. టౌన్ ప్లానింగ్ కు సంబంధించి ఏవరైనా అక్రమ నిర్మాణాలు, పారిశుధ్య నిర్వహణపై ఫిర్యాదులు నమోదు చేసేందుకు పురపాలక కార్యాలయంలో కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, 57 వ డివిజన్ అభివృద్ధి కోసం 85 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేసుకుంటామని అన్నారు. ఈ డివిజన్ లో ఉన్న సమస్యలను స్థానిక కార్పొరేటర్ మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారని, మున్సిపల్ శాఖ, ఇతర అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో 57వ డివిజన్ కార్పొరేటర్ యం.డి. రఫీద బేగం, కార్పొరేటర్ కమర్తపు మురళీ, ప్రజాప్రతినిధులు, పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజినీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల సంతృప్తి, సంతోషమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కష్టపడుతున్నారు : ప్రత్తిపాటి.



- కూటమి ప్రభుత్వం 6 నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా 1400 నూతన ఆర్టీసీ బస్సులు అందుబాటులోకి తెచ్చింది.
- త్వరలో 2 వేల బస్సులు రానున్నాయి.

**పల్నాడు: సి కే న్యూస్:**చిలకలూరిపేట : గత ప్రభుత్వం ఆర్టీసీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, కూటమి ప్రభుత్వం ప్రజల సంతృప్తి, సంతోషమే లక్ష్యంగా పని చేస్తూ, గాడి తప్పిన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తోందని మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారము చిలకలూరిపేట బస్టాండ్ లో నూతన బస్సు సర్వీసులను ప్రారంభించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 1400 నూతన బస్సులు అందుబాటులోకి తీసుకొచ్చి%శీ%దని, త్వరలోనే మరో 2 వేల బస్సులు రానున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే ప్రజలతో మంచి ప్రభుత్వం అనిపించుకుందని, రెట్టింపు ఉత్సాహంతో వారి ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తోందని మాజీ మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో, రాష్ట్ర ప్రజల సుఖ సంతోషాలే లక్ష్యంగా కష్టపడి పని చేస్తున్నారు. గత ప్రభుత్వం మాదిరిగా అవినీతి, అరాచకాలు, దుర్మార్గాలు, అక్రమ కేసులకు మా ప్రభుత్వం తావు ఇవ్వడం లేదని 6 నెలల పాలనలోనే ప్రజలు గ్రహించారు. గత ప్రభుత్వంలో భయం భయంగా బ్రతికిన ప్రజలు, ఇప్పుడు ప్రశాంతంగా జీవిస్తున్నారు. గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ, కేవలం 6 నెలల్లోనే తన అనుభవంతో ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని గాడిలో పెట్టారు. ఆయన పనితీరు మెచ్చి.. ఇంకా పది కాలాలపాటు రాష్ట్రానికి చంద్రబాబే ముఖ్యమంత్రిగా ఉండాలని, అప్పుడే ఏపి అన్ని రంగాల్లో నెంబర్-1 గా నిలుస్తుందని ప్రజలు అభిలషిస్తున్నారు. 164 స్థానాలు తమకు కట్టబెట్టిన ప్రజల సంతృప్తి, సంతోషమే ధ్యేయంగా 74 ఏళ్ల వయసులో చంద్రబాబు అహర్నిశలు రాష్ట్రం కోసమే కష్టపడుతున్నారు అని పుల్లారావు తెలియచేశారు. చిలకలూరిపేట బస్టాండ్ లో స్థానిక డిపో నుంచి విజయవాడ, హైదరాబాద్ (మియాపూర్) వెళ్లే నూతన బస్ సర్వీసులను ఈ సందర్భంగా ఆయన ప్రారంభించారు. అనంతరం బస్టాండ్ లోని ప్రయాణికులతో మాట్లాడి ఆర్టీసీ సేవలపై ఆరా తీశారు. బస్టాండ్ పరిసరాలతో పాటు క్యాంటీన్, షాపులను పరిశీలించి ఆహార పదార్థాల నాణ్యతపై వినియోగదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రయాణికుల భద్రత ఎలా ఉందని డిపో సిబ్బందిని ప్రశ్నించి, స్థానికంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. కొత్త బస్ సర్వీసులను ప్రజలు వినియోగించుకోవాలని పుల్లారావు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు షేక్ కరిముల్ల, జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయి బాబు, డీఎం రాంబాబు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మురికిపూడి ప్రసాద్, నేలం యేసు రాజుకు ఘన సన్మానం.



**చిలకలూరిపేట ఇంచార్జ్ సి కే న్యూస్**చిలకలూరిపేట: పట్టణంలోని తెలుగు జర్నలిస్టుల సంఘ ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయంలోని గల ఏలూరి సిద్దయ్య విజ్ఞాన కేంద్ర మందిరంలో ఆదివారం మురికిపూడి ప్రసాదు, నేలం యేసు రాజుకు ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ సుమారు 15 సంవత్సరాలుగా బాపూజీ వృద్ధాశ్రమం ఏర్పాటు చేసి, వృద్ధులను, అనాధలను సేవ చేస్తున్నటువంటి మురికిపూడి ప్రసాద్ కు ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన చెందినటువంటి ఆదరణ వెల్ఫేర్ సొసైటీ మదర్ థెరిస్సా జాతీయ సేవా పురస్కారం 2024 అవార్డు అందుకున్నారు.ప్రధాన పత్రిక అయినటువంటి వార్త పేపర్ లో విలేఖరిగా పని చేస్తున్నారు. అదేవిధంగా వినియోగదారుల పరిరక్షణ ఫోరం ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తన వంతుగా ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి ప్రసాద్ కు పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అటువంటి వ్యక్తిని తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం తరపున ఘనంగా సన్మానం చేయడం జరిగిందని నాయకులు పేర్కొన్నారు. మండలంలోని మురికిపూడి గ్రామానికి చెందినటువంటి నేలం యేసురాజు అదే గ్రామంలో గ్రానైట్ క్వారీలకు వ్యతిరేకంగా ఉద్యమం చేశారు. మురికిడిపూడి గ్రామ లూథరన్ సంఘ ప్యారిస్ డెలిగేట్ మెంబర్ గా నియమితులయ్యారు.పత్రికా రంగంలో ఆయా సమస్యలను వెలికి తీయడంలో తృడమైనటువంటి పాత్ర పోషించిన యేసు రాజు కు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం నాయకులు బి.శ్రీను నాయక్, భూపాని వెంకటేశ్వర్లు,కొండ్ర ముట్ల నాగేశ్వరరావు, తుర్లపాటి వెంకట నగేష్, సలికినిడి నాగరాజు, బొంత పృధ్వి, ప్రత్తిపాటి చిన్న,పుట్టా వెంకట బుల్లోడు,బి.రాంబాబు నాయక్, కె.రామాంజనేయులు తో పాటు ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు.

- గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ -ఎస్ టి యు నాయకులు.




**నందవరం మండలం సి కే న్యూస్**నందవరం మండల కేంద్రం లొ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఎస్టీయూ ఎమ్మిగనూరు తాలూకా కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు

ఈ సందర్భంగా ఎస్ టి యు నాయకులు వెంకటేశ్వర్లు బసవరాజు లు మాట్లాడుతూ మనందరి జీవితాలలో గణితం ఉంటుందని కానీ చాలా అరుదుగా కొందరి జీవితమే గణితంలో ఉంటుందని అలాంటి కోహినూర్ వజ్రమే శ్రీనివాస రామానుజన్ అని అన్నారు. శ్రీనివాస రామానుజన్ కు సహజ సిద్ధంగా చిన్నతనము నుండి గణితం పట్ల ఆసక్తి కలిగి ఉండి గణితంలో అనేక సమస్యలు సాధిస్తూ గణిత శాస్త్రవేత్తగా ప్రసిద్ధి చెందాడన్నారు. అందరూ గాలిని శ్వాసిస్తే ఆయన గణితాన్ని శ్వాసించారన్నారు. ఆయన ఓ అసాధారణ గణిత దైవమని ఆయన జీవితాన్ని శోధిస్తే మనకు అర్థమవుతుంది అని తెలిపారు. ఉపాధ్యాయులు వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులకు గణితం పట్ల ఉన్న భయాన్ని, ఆందోళనలను తొలగిస్తూ అర్థమయ్యేలా ఆకట్టుకునే రీతిలో ఆటపాటల ద్వారా బోధించాలన్నారు. రామానుజన్ వంటి జీనియస్ ను తయారీ చేయడానికి కృషి చేయాలని కూడా వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు బసవరాజు, చంద్రశేఖర్, ప్రసన్నరాజు, లక్ష్మన్న, సరళ బసవరాజు, రంజాన్, యల్లప్ప, రాముడు పాల్గొన్నారు.

# 52 శాతం మంది పురుషులకు గృహహింస

బెంగళూరు ఇంజినీర్ అతుల్ సుభాష్ తన భార్య, అత్తమామల వేధింపులతో విసిగిపోయి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు అతుల్ సుభాష్ సుమారు గంటన్నర వీడియో తీసి పోస్ట్ చేశాడు. అంతే కాకుండా 24 పేజీల సూసైడ్ నోట్‌ను కూడా వదిలిపెట్టాడు. అతుల్ సుభాష్‌కు న్యాయం చేయాలంటూ సోషల్ మీడియాలో ఇప్పుడు డిమాండ్ వినిపిస్తోంది. అతుల్ సుభాష్ ఆత్మహత్య లా అండ్ ఆర్డర్, సమాజంలో పురుషుల పట్ల ద్వంద్వ వైఖరిని బహిర్గతం చేసింది. అతుల్ సుభాష్‌పై అతని భార్య చాలా తప్పుడు కేసులు పెట్టింది. అతుల్ ఇలాంటి ప్రమాదకరమైన చర్య తీసుకునేంత మేరకు తనను బలవంతం చేశారు. ఈ కేసు తర్వాత, పురుషులపై అఘాయిత్యాలపై సోషల్ మీడియాలో స్వరాలు లేవనెత్తాయి. భారతదేశంలో ఇది మొదటి కేసు కాదు, ఇంతకు ముందు కూడా చాలా మంది పురుషులు ఇలాంటి హింసకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డారు.బెంగళూరు టెకీ ఉద్యోగి అతుల్ సుభాష్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అతని భార్య, అత్త, బావమరిదిని ప్రయాగ్‌రాజ్‌లో పోలీసులు అరెస్టు చేశారు. భార్య వేధింపులు భరించలేక 24 పేజీల లేఖ రాసి ఆత్మహత్య చేసుకున్నాడు.భార్య వేధింపులు భరించలేక బెంగళూరు టెకీ అతుల్ సుభాష్ ఆత్యహత్య కేసు మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. అతుల్ భార్య నిఖితా సింఘానియాతోపాటు ఆమె తల్లి, సోదరుడుని కూడా పోలీసులు అరెస్టు చేశారు. ప్రయాగ్‌రాజ్‌లో వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడ కోర్టులో హాజరుపరిచి జ్యూడీషియల్ కస్టడీకి తరలించారు. బెంగళూరుకి చెందిన అతుల్ అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకోవడం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తన భార్య వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నానని 24 పేజీల లేఖను రాసి అతుల్ చనిపోయాడు. తప్పుడు కేసులతో భార్యలు వేధిస్తే.. భర్తలకు చనిపోవడం తప్ప మరొక దారి లేదని వాపోయాడు. భర్త ఉద్యోగం చేయకపోయిన జాబ్ చేస్తున్న భార్యకు భరణం ఇవ్వాలని తన బాధను వ్యక్తపరిచాడు. మొదట కోటి రూపాయిలు ఇవ్వాలని అతుల్ భార్య డిమాండ్ చేసిందని ఆ తర్వాత రూ.3 కోట్లు ఇవ్వాలని డిమాండ్చేసిందని లేఖలో వెల్లడించాడు. చివరకు తన కొడుకును చూడటానికి కూడా రూ.30 లక్షలు డిమాండ్ చేసిందని అతుల్ ఆందోళన చెందాడు. కొందరు మహిళలు ఇలానే మగాళ్లను వేధించి వారి కన్నీటి చుక్కలతో డబ్బు పోగేసుకుంటున్నారని అతుల్ బాధపడ్డాడు.తన భార్య వేధింపులు భరించలేక నెల రోజులు ముందు నుంచే ఆత్మహత్య చేసుకోవడానికి ప్లాన్ చేశాడు. తన క్రెడిట్ కార్డు బిల్లులు, ఆఫీస్ వర్క్ అన్ని కూడా పూర్తి చేసి ప్లాన్ ప్రకారం ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో పోలీసులు భార్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దీంతో ఆమె తప్పించుకుని తిరుగింది. చివరకు పోలీసుల చేతికి చిక్కింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 అందరికీ సమాన హక్కులు కల్పిస్తోంది. కానీ చాలా సందర్భాలలో భారతదేశంలో అలా జరగదు. ఉదాహరణకు, మనం శాంతిభద్రతల గురించి మాట్లాడినట్లయితే, పోలీసులు, న్యాయవ్యవస్థ పురుషుల కంటే మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి. దీనికి చాలా ఆధారాలు ఉన్నాయి. తాజా ఉదాహరణ గురించి మనం మాట్లాడుకుంటే, బెంగళూరు ఇంజనీర్ అతుల్ సుభాష్ ప్రస్తుతం దేశంలో చర్చనీయాంశంగా మారింది. మహిళలు కూడా ఆయన పట్ల తమ సంతాపాన్ని తెలియజేస్తున్నారు. భారత్‌లో ఆత్మహత్యల వార్తలు అసాధారణం కాకపోయినా, ఈ ఆత్మహత్య దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారి తీసింది. సోషల్ మీడియా వేదికగా భారత్‌లో మగవారి హక్కులపై పెద్ద చర్చ జరుగుతోంది.ముఖ్యంగా భారతీయ సమాజంలో తరతరాలుగా మహిళపై ఉండే వేధింపులు, అణచివేత నుంచి రక్షణ కల్పించడం కోసం ఏర్పాటు చేసిన చట్టాలు, కాలక్రమంలో పురుషుల పాలిట శాపంలా మారాయని వాదించే వారి సంఖ్య పెరిగింది.ఈ చట్టాలపై పోరాడుతూ, వీటి బాధితులకు అండగా అనేక స్వచ్ఛంద సంస్థలు మగవారి కోసం పోరాడుతున్నాయి. అటువంటి సంస్థలన్నీ ఇప్పుడు ఈ అతుల్ ఆత్మహత్య కేసును దేశంలో మగవారికి వ్యతిరేకంగా చట్టాల దుర్వినియోగానికి ఒక పెద్ద ఉదాహరణగా చూపుతున్నాయి.చట్టాల దుర్వినియోగం అరికట్టి, మగ-ఆడ అంటూ లింగ వివక్ష లేని చట్టాలు రావాలని వారు డిమాండ్ చేస్తున్నారు.స్త్రీల వేధింపుల వల్ల మగ వారి మరణాలు గణనీయంగా ఉన్నాయని చెబుతోంది ఏకం న్యాయ ఫౌండేషన్. దీనిపై ఆ సంస్థ ఒక నివేదిక విడుదల చేసింది.ఆ నివేదిక ప్రకారం, 2023లో ఆ సంస్థ పరిశీలించిన కేసుల్లో భర్తను భార్య చంపిన సుమారు 306 కేసుల్లో 213 వివాహేతర సంబంధాల వల్ల, 55 కుటుంబ గొడవల వల్లా, మిగతావి ఇతర కారణాల వల్ల జరిగాయి.ఇక అదే ఏడాది వారు అధ్యయనం చేసిన 517 ఆత్మహత్య కేసుల్లో మగవారు మానసిక వేధింపుల వల్ల 235 మంది, కుటుంబ హింస వల్ల 22 మంది, వివాహేతర సంబంధాల వల్ల 47 మంది, తప్పుడు కేసుల వల్ల 45 మంది, ఇతర కారణాల వల్ల 168 మంది మరణించారు.ఈ మానసిక వేధింపులు అంటే భార్య లేదా ఆమె తరపు వారి నుంచి తప్పుడు కేసులు, ఆరోపణలు, జైలుకు పంపుతామనే బెదిరింపులు వంటివే ఎక్కువని చెబుతోంది ఆ నివేదిక.ఇక ఎన్సీఆర్బీ సమాచారం ప్రకారం 2022లో భారత్‌లో ఆత్మహత్య చేసుకున్న వారు 1,70,924 మంది. వారిలో ఆడ, మగ కలిపి కుటుంబ సమస్యల వల్ల 31.7 శాతం, వివాహ సంబంధిత సమస్యల వల్ల 4.8 శాతం, ప్రేమ వ్యవహారాల వల్ల 4.5 శాతం మరణించినట్టు తెలుస్తోంది.2021 కూడా దాదాపు ఇదే శాతంలో ఉన్నాయి. ఇలా చనిపోయిన వారిలో 2022లో మగవారు 71.8 శాతం కాగా, ఆడవారు 28.2, అలాగే 2021లో మగవారు 72.5 శాతం మంది చనిపోగా, ఆడవారు 27.4 శాతం మంది చనిపోయారు. అంటే ఆత్మహత్యల్లో ఆడవారి కంటే మగవారివి రెండింతలు ఎక్కువ ఉంటున్నాయి.అదే సందర్భంలో వివాహ సమస్యలు, అందులోనూ కట్నం వేధింపులు, పిల్లలు కలగకపోవడం అనే కారణాలతో చనిపోయే వారిలో మాత్రం మహిళల సంఖ్య ఎక్కువని ఎన్సీఆర్బీ డాటా చెబుతోంది.అయితే ఈ విషయం బాగా వివాదం కావడంతో పురుషుల పట్ల న్యాయ వ్యవస్థ, సామాజిక వ్యవస్థ అనుచిత వైఖరిని వెల్లడిస్తుంది. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ పరిశోధన ప్రకారం.. భారతదేశంలో 52.4శాతం మంది పురుషులు తమ జీవితంలో ఏదో ఒక సమయంలో గృహ హింసకు గురవుతున్నారు. వీరిలో దాదాపు 49శాతం మంది పురుషులు మానసిక వేధింపులకు గురవుతున్నారు. 6శాతం మంది శారీరక హింసకు గురవుతున్నారు.బ్రిటన్ ఆఫీస్ ఫర్ నేషనల్ స్టాటిస్టిక్స్ నివేదిక ప్రకారం.. ఇంగ్లండ్‌లో గృహ హింసకు గురైన ప్రతి ముగ్గురిలో ఒకరు పురుషుడు. గృహ దుర్వినియోగం మొత్తం కేసులలో, 25శాతం పురుషులు బాధితులుగా గుర్తించారు. అంతే కాదు ప్రపంచంలోనే అగ్రరాజ్యం అమెరికాలోనూ ఈ సమస్య తక్కువేమీ కాదు. అమెరికాలో 44శాతం మంది పురుషులు తమ జీవితంలో ఏదో ఒక సమయంలో గృహ హింసకు గురవుతున్నారు. ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశంగా భావించే ఫిన్‌లాండ్‌లో కూడా పురుషులపై అఘాయిత్యాల ఉదంతాలు కనిపిస్తున్నాయి. ఫిన్‌లాండ్‌లో గృహ హింసకు సంబంధించిన మొత్తం కేసుల్లో 31శాతం పురుషులు బాధితులుగా గుర్తించారు. భూటాన్‌లో 2023లో 778 కేసులు నమోదయ్యాయి. అందులో 69 మంది మెయిల్ బాధితులు ఉన్నారు.


# కేన్సర్ కు ప్రధాన కారకాలు ఇవే.. జాగ్రత్త!

## స్థూలకాయం, కుటుంబ చరిత్ర, నిశ్చల జీవనంతో రిస్క్

## పొగాకు నమలడం, పొగతాగడం ప్రమాదకరం

## డీజిల్ వాహనాల వ్యర్థాలు, అనారోగ్యకర ఆహారం పట్ల జాగ్రత్త

సమాజాన్ని పట్టి పీడిస్తున్న జబ్బులలో కేన్సర్ అత్యంత కీలకమైనది. ప్రతి ఒక్కరూ దీని గురించి మెరుగైన అవగాహనతో ఉండడం వల్ల, దీని బారిన పడకుండా చూసుకోవచ్చు. అసలు ఇది ఎందుకు వస్తోంది? అనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ, పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. 2025 నాటికి భారత్ ను కేన్సర్ పట్టి పీడిస్తుందంటూ 2022లో బీఎంసీ కేన్సర్ లో ప్రచురితమైన ఓ అధ్యయనం హెచ్చరించింది. భారతీయులకు ప్రధానంగా ఐదు రకాల కేన్సర్లు ముప్పుగా పరిణమించాయి. లంగ్ కేన్సర్, బ్రెస్ట్ కేన్సర్, ఈసోఫాజియస్ కేన్సర్, ఓరల్ కేన్సర్, స్టొమక్ కేన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. వీటికి వైద్యులు చెబుతున్న కారణాలు ఏంటో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.



### లంగ్ కేన్సర్

సిగరెట్ల అలవాటు లంగ్ (ఊపిరితిత్తులు) కేన్సర్ కు ప్రధాన కారణంగా ఉంటోంది. మరి సిగరెట్ తాగని వారిలోనూ ఇటీవలి కాలంలో ఈ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఆస్బెస్టాస్, ఆర్సెనిక్, సిలికా, డీజిల్ వాహనాలు విడుదల చేసే పొగ లంగ్ కేన్సర్ కు కారణమవుతున్న ఇతర ముఖ్య కారకాలు. కనుక వీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. కుటుంబంలో కేన్సర్ చరిత్ర ఉంటే, వారసులకు కూడా వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. మొత్తం కేన్సర్ కేసుల్లో లంగ్ కేన్సర్ కేసులు 6 శాతంగా ఉంటున్నాయి.

### బ్రెస్ట్ కేన్సర్

మన దేశంలో నమోదవుతున్న మొత్తం కేన్సర్ కేసుల్లో బ్రెస్ట్ కేన్సర్ కేసులు 13 శాతంగా ఉంటున్నాయి. ముఖ్యంగా 50 ఏళ్లు దాటిన (పోస్ట్ మెనోపాజ్) మహిళల్లో దీని రిస్క్ ఎక్కువ. కానీ, యువతుల్లోనూ ఇది వెలుగు చూస్తోంది. వారసత్వంగా బీఆర్ సీఏ1, బీఆర్ సీఏ2 జీన్స్ మ్యుటేషన్ ఉన్న వారిలోనూ దీని రిస్క్ ఎక్కువ. అధిక బరువు, హార్మోన్ల రీప్లేస్ మెంట్ థెరపీ, శారీరకంగా కదలికల్లేని జీవనం దీనికి కారణమవుతున్నాయి.

### ఈసోఫాజియల్ కేన్సర్

అన్న వాహికకు వచ్చేది ఇది. పొగాకు నమిలే అలవాటు, పొగతాగడం వల్ల దీని రిస్క్ ఎక్కువ ఉంటుంది. అచలేసియా అనే మెడికల్ కండీషన్ వల్ల కూడా ఇది వస్తుంది. అచలేసియా అనేది అన్న వాహిక కండరాలకు సంబంధించి సమస్య. అన్నవాహికలో నరాలు దెబ్బతినడం వల్ల కూడా అచలేసియా వస్తుంది. అనారోగ్యకర ఆహార సేవనం, స్థూలకాయం, కొన్ని రకాల ఆహార కెమికల్స్ కూడా దీనికి కారణమవుతాయి.

### ఓరల్ కేన్సర్

గొంతులో వచ్చే కేన్సర్ కు ఎక్కువ శాతం పొగాకు నమిలే అలవాటే కారణంగా ఉంటోంది. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పీవీ) వల్ల కూడా ఓరల్ కేన్సర్ వస్తుందని ఇటీవలే అధ్యయనాలు గుర్తించారు. హెచ్ పీవీ అనేది స్త్రీలలో గర్భాశయ ముఖద్వార కేన్సర్ కు కారణమయ్యేది. నోటితో చేసే శృంగార పనులతో ఇది గొంతు కేన్సర్ కు దారితీస్తుంది. అల్ట్రావయలెట్ కిరణాలు, స్థూలకాయం వల్ల కూడా రావచ్చు.

### స్టొమక్ కేన్సర్

గ్యాస్ట్రో ఈసోఫాజియల్ రిఫ్లక్స్ అనే సమస్య స్టొమక్ కేన్సర్ కు ప్రధాన కారణంగా ఉంది.ద

హెలికో బ్యాక్టర్ పైలోరి (హెచ్ పైలోరి) అనే బ్యాక్టీరియాతో వచ్చే ఇన్ఫెక్షన్ కూడా దీనికి కారణమవుతుంది. పొట్టలో పాలిప్స్ ఉన్నా, అవి కేన్సర్ కు దారితీయవచ్చు. అన్ని కేన్సర్లలోనూ స్థూలకాయం, నిశ్చల జీవనం, కుటుంబ చరిత్ర ప్రధాన కారణాలుగా ఉంటున్నాయి.

# శరీరంలో అత్యంత ముఖ్యమైన జాయింట్ ఇది.. దీని పట్ల జాగ్రత్త

## జీవిత కాలంలో 80 శాతం బరువును మోసే మోకీలు

## వృద్ధాప్యంలో మోకీలు శస్త్రచికిత్స వద్దనుకుంటే ముందే జాగ్రత్తలు తీసుకోవాలి

## నడక, ఈత, సైక్లింగ్ వ్యాయామాలకు పరిమితం కావాలి

మన శరీర బరువును మోసే అత్యంత ముఖ్యమైన కీలు.. మోకీలు. 15-20 ఏళ్ల క్రితంతో పోలిస్తే నేడు మోకీలు మార్పిడి శస్త్రచికిత్సలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఎందుకని అని విశ్లేషిస్తే ఎన్నో విషయాలు బోధపడతాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ మోకీలు పట్ల అశ్రద్ధ పనికిరాదని, దీన్ని జాగ్రత్తగా చూసుకుంటే వృద్ధాప్యంలో శస్త్రచికిత్సల అవసరం ఏర్పడదని నిపుణులు సూచిస్తున్నారు.

మన రోజువారీ జీవితంలో నడకతోపాటు, బరువులు మోయడం, ప్రతి కదలికలోనూ మోకీలు సేవలు కీలకంగా పనిచేస్తుంటాయి. మన జీవిత కాలంలో 80 శాతం బరువును మోకీలే మోస్తుంటుంది. మెట్లు ఎక్కడం, నడవడమే కాదు.. వంగినప్పుడు, జంప్ చేసినప్పుడు, డ్యాన్స్ చేసినప్పుడు, బరువులు ఎత్తినప్పుడు మోకీలు సేవలు కీలకంగా మారతాయని డాక్టర్ శ్రీరామ్ నెనే తెలిపారు.



మోకీలు ఆరోగ్యంగా ఉండేందుకు కొన్ని రకాల వ్యాయామాలు తప్పకుండా చేసుకోవాలి. ఈత కొట్టడం, నడవడం, సైకిల్ తొక్కడం ఇవన్నీ మేలు చేస్తాయి. ఫిజియోథెరపిస్ట్ ని ఒకసారి కలిస్తే నీ స్ట్రెంతెన్ ఎక్సర్ సైజ్ లను చేసి చూపిస్తారు. ఆ తర్వాత రోజువారీగా ఇంట్లోనే చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించి యూట్యూబ్ లో వీడియోలు కూడా లభిస్తాయి.

బరువులు ఎత్తడం తదితర కఠిన వ్యాయామాలు చేయడానికి ముందు మోకాళ్ల గురించి ఒక్కసారి ఆలోచించాలి. ఒకేసారి అధిక బరువు వేయకుండా క్రమంగా పెంచుకుంటూ వెళ్లాలి. జాగింగ్, ఫుట్ బాల్ బాస్కెట్ బాల్ వంటి వాటికి దూరంగా ఉండాలి. వీటి కారణంగా మోకీలుకి గాయాలు అవుతాయి. బరువులు ఎత్తేటప్పుడు మోకాలికి బ్రేస్ వేసుకోవాలి.

ఇక మోకీలుపై అధిక బరువు పడకుండా ఉండాలంటే, శరీర బరువు పరిమితికి మించి లేకుండా చూసుకోవాలి. సరైన పాదరక్షలు ధరించాలి. కనీసం గంటకు ఒకసారి అయినా లేచి రెండు నిమిషాలపాటు నడవాలి.



పింక్ రంగులో కరిష్మా తన్నా యొక్క అందమైన పోజులు

# మెల్లిగా ఎలాగోలా దీపిక వెంట పడుతోందా?




ఇక్కడ మెల్లిగా ఎలాగోలా బతికేయడానికి రాలేదు! ఈ ముంబైని ఉలిలి పోయించడానికి వచ్చానని అంటాడు బిజినెస్ మేన్ మహేష్. చూస్తుంటే రాశీఖన్నా తీరు తెన్నులు కూడా ఇంచుమించు అలానే ఉన్నాయి. ఈ భామ మెల్లిగా ఏదోలా బతికేసేందుకు సిద్ధంగా లేదు. ఫ్యామిలీమ్యాన్ లాంటి బ్లాక్ బస్టర్ వెబ్ సిరీస్ తో ప్రపంచం దృష్టిని ఆకర్షించిన రాజ్ అండ్ డీకేలకు చేరువైన రాశీఖన్నా ఎంతో తెలివిగా ఫర్జీ సిరీస్ కి కమిటైంది. ఆ ఒక్క వెబ్ సిరీస్ తో రాశీ పేరు దేశవ్యాప్తంగా మార్మోగింది. అంతకుముందెన్నడూ ఇంతగా కితాబులు అందుకోలేదు.

అందుకే ఇదే అదనుగా తన హవా ఏంటో చూపించాలనుకుంటోంది. ఇతర స్టార్ హీరోయిన్ల వెంటపడి నెమ్మదిగా రేసులో ఒక్కో మెట్టు పైకి ఎక్కాలని ఆలోచిస్తోంది. అనుకున్నదే తడవుగా ఇతర స్టార్ హీరోయిన్లతో పోటీపడుతూ బ్రాండ్లలోను దూసుకుపోతోంది. మ్యాన్కైండ్ ఫార్మా హౌస్ నుండి యాంటీ ఇన్ ఫ్లమేటరీ యాంటీ బాక్టీరియల్ జెల్ ఫేస్ వాష్ అయిన AcneStar కి రాశీ బ్రాండ్ అంబాసిడర్ గా ఎంపికైంది. ప్రేక్షకులతో మెరుగ్గా ఎంగేజ్ చేయడానికి సదరు బ్రాండ్ కొత్త ముఖంగా బహుభాషా ప్రతిభావంతులైన రాశి ఖన్నాను ఎంపిక చేసుకుంది. రాశి ఖన్నా తన సినిమాలతో విభిన్న భాషలు- మాధ్యమాలు- కళా ప్రక్రియల ద్వారా స్పెక్ట్రమ్ అంతటా ప్రజాదరణ పొందినందున బ్రాండ్ కి మల్టీ ట్యాలెంటెడ్ గాళ్ తో ప్రచారాన్ని కోరుకుంది. TVCతో పాన్ ఇండియా లెవల్లో మరింత విస్తృత ప్రచారం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాశి ఖన్నా తన OTT షోలు రుద్ర: ది ఎడ్జ్ ఆఫ్ డార్క్నెస్ - ఫర్జితో దేశవ్యాప్తంగా క్రేజ్ ను సృష్టించింది. ప్రస్తుతం యోధ లాంటి భారీ చిత్రం కోసం ధర్మ హీరోయిన్ గాను మారింది. దేశ విదేశాల్లో అసాధారణ ఫాలోయింగ్ ఉన్న దీపిక పదుకొనే ఓవైపు బ్రాండ్స్ లో అగ్రనాయికగా దూసుకుపోతుంటే ఇప్పుడు యువనటి రాశీఖన్నా తనను అనసరించడం ఆసక్తికరం.

**టాప్ అంబాసిడర్ దీపిక..**

ప్రముఖ అంతర్జాతీయ ఫ్యాషన్ హౌస్ లూయిస్ విట్టన్ కి సంతకం చేసిన మొదటి భారతీయురాలిగా దీపికా పదుకొనే పేరు ఇటీవల మార్మోగుతోంది. లూయిస్ వీట్టన్ తర్వాత వజ్రాభరణాల సంస్థ కార్టియర్ కి సంతకం చేసింది. కార్టియర్ ఆభరణాలకు అతిపెద్ద ప్రపంచ రాయబారిగా దీపిక మారింది.

గ్లోబల్ లగ్జరీ బ్రాండ్ లకు దీపిక సంతకం చేయడం ఇతర నటీనటులకు తలుపులు తెరిచి మార్గం చూపడమేనని భావించాలి. హాలీవుడ్ అరంగేట్రం సహా %వీజు% గాలాకు హాజరు కావడం వరకు.. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీ మెంబర్ గా ఉండటం నుంచి దీపికా అంతర్జాతీయంగా FIFA ట్రోఫీని ఆవిష్కరించడం వరకూ ప్రతిదీ ఆసక్తికరం. దీపికా పదుకొనే చివరిసారిగా బాలీవుడ్ బ్లాక్ బస్టర్ పఠాన్లో కనిపించింది. ఇందులో షారుఖ్ ఖాన్ - జాన్ అబ్రహంతో కలిసి గూఢచారి పాత్రను పోషించింది. తదుపరి హృతిక్ రోషన్ తో కలిసి ఫైటర్ లో నటించనుంది. ఈ చిత్రం పైలట్ ల జీవితం నేపథ్యంలో ఆసక్తికర కథాంశంతో రూపొందనుంది. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఏరియల్ యాక్షన్ ఎంటర్ టైనర్ ఇది. ఇందులో అనిల్ కపూర్- కరణ్ సింగ్ గ్రోవర్- అక్షయ్ ఒబెరాయ్ తదితరులు కీలక పాత్రల్లో నటించనున్నారు. మరోవైపు ప్రభాస్ సరసన పాన్ ఇండియా మూవీ ప్రాజెక్ట్ కే లోను దీపిక నటిస్తోంది.

# సౌత్ హీరోతో చేయాలంటే ఆమె డబుల్ డిమాండ్

బాలీవుడ్ ముద్దుగుమ్మలు ఒకప్పుడు సౌత్ సినిమాలపై ఆసక్తికనబర్చే వారు కాదు. కానీ ఇప్పుడు బాలీవుడ్ ముద్దుగుమ్మలు సౌత్ స్టార్స్ కి పెరిగిన క్రేజ్ మరియు సౌత్ సినిమాలకు పాన్ ఇండియా రేంజ్ లో పెరిగిన క్రేజ్ కారణంగా నటించేందుకు ఒకే చెబుతున్నారు. ఇప్పటికే బాలీవుడ్ కు చెందిన పలువురు స్టార్ హీరోయిన్స్ సౌత్ లో నటించారు.

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకునే ప్రస్తుతం ప్రభాస్ హీరోగా రూపొందుతున్న ప్రాజెక్ట్ కే సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. బాలీవుడ్ తో పాటు హాలీవుడ్ ప్రాజెక్ట్ లతో బిజీగా ఉన్న దీపికా పదుకునే సౌత్ సినిమాల్లో నటించేందుకు డబుల్ రెమ్యూనరేషన్ డిమాండ్ చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. తాజాగా తమిళ హీరో శింబు తో కమల్ హాసన్ ఒక సినిమాను నిర్మిస్తున్నాడు. పాన్ ఇండియా రేంజ్ లో దేసింగ్ పెరియసామి దర్శకత్వంలో ఈ సినిమా రూపొందబోతుంది. ఈ సినిమా కోసం హీరోయిన్ గా దీపికా పదుకునేను సంప్రదించడం జరిగిందట. శింబుకు జోడీగా ఆమె నటించేందుకు ఒకే చెప్పిందట.. కానీ పారితోషికం విషయంలో షాక్ ఇచ్చిందట. తమిళ మీడియా వర్గాలు మరియు బాలీవుడ్ సర్కిల్స్ నుండి అందుతున్న సమాచారం ప్రకారం శింబు కి జోడీగా నటించేందుకు గాను రూ.30 కోట్ల పారితోషికం డిమాండ్ చేసిందట. అంతే కాకుండా షూటింగ్ కి హాజరు అయిన సమయంలో తనతో పాటు తన స్టాఫ్ కి కూడా ఫైవ్ స్టార్ హెూటల్ లో బస ఏర్పాటు చేయాల్సిందిగా డిమాండ్ చేసిందట. దీపికా పదుకునే చేసిన డిమాండ్ తో షాక్ అయిన చిత్ర యూనిట్ సభ్యులు ఆమె డిమాండ్ చేస్తున్న మొత్తంలో మూడవ వంతు ఇచ్చినా కూడా మరో బాలీవుడ్ హీరోయిన్ వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారట. ప్రస్తుతానికి దీపికా పదుకునేను ఈ సినిమాలో నటింపజే యోచనను వదిలేసినట్లుగా వార్తలు వస్తున్నాయి.

బాలీవుడ్ హీరోలతో చేసే సినిమాలతో పోల్చితే సౌత్ సినిమాలకు దాదాపు రెట్టింపు పారితోషికం డిమాండ్ చేయడం ఎంత వరకు కరెక్ట్ అంటూ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



# కేన్స్ వేడుకలకు వెళుతూ ఫేషియల్ అయినా చేస్కోలేదు!



ప్రతిష్టాత్మక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో రెడ్ కార్పెట్ పై రెండోసారి మెరిసే అవకాశం రావడంతో కథానాయిక అదితి రావ్ హైదరీ ఉత్కంఠను ఆపుకోలేని సన్నివేశం కనిపించింది. పాపులర్ అంతర్జాతీయ ఈవెంట్ లో తనదైన ముద్ర వేయడానికి అదితీ ఏ ఒక్క అవకాశాన్ని కోల్పోవడం లేదు. ఇటీవల జరిగిన ఓ ఇంటర్వ్యూలో రెండోసారి కేన్స్ ఈవెంట్ కి హాజరవుతున్నప్పుడు తనకు ఎలా అనిపించిందో చెప్పింది. కేన్స్ రెడ్ కార్పెట్ పై ఆమె రెండవసారి కనిపించడం గురించి అదితి రావ్ హైదరి మాట్లడింది. - గత సంవత్సరం ఇది నాకు కొత్తగా ... కొంత నిరుత్సాహంగా అనిపించింది. కానీ నేను చెప్పేది ఏమిటంటే.. ప్రతి అడుగు ఆత్మవిశ్వాసంతో వేయాలి. నేను ధరించాలనుకున్నవే ధరిస్తాను. నేను నేనుగా ఉండేలా చూసుకుంటాను. ఇలా అయితేనే నాకు కొంచెం సౌకర్యంగా ఉంటుంది - అని తెలిపింది. ఈ సంవత్సరం నేను వెళ్ళే ముందు చివరి రోజు వరకు షూటింగ్ చేసాను. ఐఫా వేడుకల కోసం ప్రిపేరవ్వడానికి లేదా వ్యక్తిగతంగా ఫేషియల్ చేసుకోవడానికి కూడా నాకు సమయం లేదు! అని తెలిపింది. ఈ సంవత్సరం ఆస్కార్ లను గెలుచుకున్న భారతీయుల గురించి అదితి ప్రత్యేకించి నొక్కి చెప్పారు. - మనం ఆస్కార్ ను గెలుచుకోవడం చాలా అద్భుతమైనది. ఇది చాలా పెద్ద విషయం. అయితే మనకు ఎల్లప్పుడూ ఇతర వ్యక్తుల నుండి గుర్తింపు అవసరం లేదని నమ్ముతున్నాను. మనం ఎవరో గర్వపడటం మన సంప్రదాయాలు- కళలు- సంస్కృతి -చరిత్ర కోసం రూట్ వేసుకోవడం కూడా చాలా ముఖ్యం. మనం మన సొంత విలువను గుర్తించాలి. మనలో మనం (ఉత్తరాది- దక్షిణాది) కలిసి గొప్ప సెలబ్రేషన్ జరుపుకోవాలి - అని అతిథి వ్యాఖ్యానించింది. కేన్స్ వంటి ప్రతిష్టాత్మకమైన ఫిల్మ్ ఫెస్టివల్ లో రెడ్ కార్పెట్ వాక్ చేయడం గురించి అడిగినప్పుడు -"నేను దీనికి కొత్త.. నా షెడ్యూల్స్ టైట్ గా ఉన్నాయి. నాకు చాలా బాధ్యతలు ఉన్నాయి.